ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 9 డిసెంబర్ 2024 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 48
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

## జయ జయహే తెలంగాణ.. జననీ జయకేతనం...



# తెలంగాణ తల్లి

ప్రారంభకులు :
గౌరవ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు

తేదీ : 09 డిసెంబర్, 2024
సమయం : సాయంత్రం 6 : 05 గం.లకు,
స్థలం : డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం





## నేడు రేపు, పింఛన్ల తనిఖీ

అమరావతి: ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల తనిఖీని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దివ్యాంగులు , ఇతర కేటగిరీల్లో అనర్హులు లబ్ధి పొందుతున్నారని ఫిర్యాదులు రావడంతో చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తప్పుడు పత్రాలతో లబ్ధి పొందుతున్న వారిని ఏరి వేయనున్నట్లు తెలుస్తోంది. తొలి విడతలో ఒక్కో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రేవు, ఎల్లుండి అధికారులు వివరాలు సేకరించనున్నారు. ఇందుకోసం పక్క మండలానికి చెందిన సిబ్బందిని నియమించనుంది. ఒక్కో బృఎందం 40 పింఛన్లను పరిశీలిస్తుంది. ఇక ఈ తనిఖీల్లో వెల్లడైన వివరాల ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఇలా ప్రతి విభాగంలో స్థానికంగా ఉండే వైసీపీ నేతల సిఫారసుల మేరకు అనర్హులైన వారికి కూడా పింఛన్లు ఇచ్చారని పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి

జిల్లా అధికారులకు పింఛన్ ల తనిఖీపై ఆదేశాలు

ఆయా సచివాలయాల పరిధిలోని పింఛన్ దారుల సంఖ్యను బట్టి ఎన్ని బృఎందాలను ఏర్పాటు చేయాలనేది నిర్ణయం తీసుకొని ఆ బృఎందం ద్వారా లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి వివరాలు సేకరించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో అప్లోడ్ చేస్తారు. ఇక ఈ మొత్తం ప్రక్రియను సోమ, మంగళవారాలలో పూర్తి చేయాలని సెర్ప్ సీఈవో వీర పాండ్యన్ అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

అనర్హులకు పింఛన్లు ఇచ్చారని విమర్శలు

ఇక ఈ తనిఖీలలో వెల్లడైన వివరాల ఆధారంగా రాష్ట్రవ్యాప్త పరిశీలన పైన ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

గత వైసిపి ప్రభుత్వ హయాంలో దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేతలు ఇలా ప్రతి విభాగంలో స్థానికంగా ఉండే వైసీపీ నేతల సిఫారసుల మేరకు అనర్హులైన వారికి కూడా పింఛన్లు ఇచ్చారని పెద్ద ఎత్తున విమర్శలు ఉన్నాయి. అంతేకాదు దీనిపైన ఆరోపణలు కూడా వెల్లువగా మారాయి.

# మనబడి మాస పత్రికను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

**● విద్యార్థులు, ఉపాధ్యాయులకు కరదీపిక 'మనబడి' ● సమగ్ర శిక్షా పథక రాష్ట్ర సంచాలకులు బి శ్రీనివాసరావు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో రూపొందిన 'మనబడి' మాసపత్రికను బాపట్లలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఆవిష్కరించారని సమగ్ర శిక్షా పథక రాష్ట్ర సంచాలకులు బి శ్రీనివాసరావు ఆదివారం విడుదల మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఎంపీ టి కృష్ణ ప్రసాద్ , ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ , పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ , డైరెక్టర్ విజయరామరాజు, బాపట్ల కలెక్టర్ వెంకట మురళి, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కరదీపికలా ఉపయోగపడే మనబడి మాసపత్రికను రాష్ట్రంలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు అన్నింటికి నెలనెలా పంపుతామని తెలిపారు. సామాజిక మాధ్యమాలు, వాట్సప్, యాప్, వెబ్సైట్ ద్వారా 'మనబడి' ఈ కాపీ అందరికీ చేరుస్తామన్నారు.

విద్యార్థులు వేసిన బొమ్మలు, రాసిన కథలు, కవితలు, పాటలు, వినూత్న ప్రయోగాలు, ఆటలు, సాధించిన విజయాలు-బహుమతులు, విద్యార్థుల విజయ గాథలకు పత్రికలో ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యావేత్తల వ్యాసాలు, ఆలోచనలతో మాస పత్రికను అందంగా ,ఆకర్షణీయంగా తీసుకురావడం తమ లక్ష్యమని వివరించారు.

'మనబడి' గౌరవ సలహాదారులుగా ఉన్నతాధికారులు, ఎడిటర్గా తాను, వర్కింగ్ ఎడిటర్గా సీనియర్ జర్నలిస్ట్ చల్ల మధుసూదనరావు, పీఆర్వోగా గణేశ్ బెహరా, సలహా సభ్యులు, ఎడిటోరియల్ కమిటీ మాసపత్రిక ప్రచురణ బాధ్యతలు చూస్తుందని తెలిపారు.

రచనలు పంపాల్సిన చిరునామా:

ఆసక్తిగల విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ రచనలను సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్టు




డైరెక్టర్ ఎడిటర్, సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయం, కేబీసీ బాయ్స్ హైస్కూల్ కాంపౌండ్, పటమట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ , పిన్ : 520 010, వాట్సాప్ నంబర్ : 87126 52298 ఈమెయిల్: . పంపవచ్చున్నారు.

# శకుని లాంటి వ్యక్తి విజయసాయి రెడ్డి





**● హోంమంత్రి అనిత విమర్శలు ● కాకినాడ పోర్టు అక్రమాలు వెలుగులోకి రాకుండా విజయసాయి రెడ్డి ప్రయత్నాలు**

**● వైసీపీ నాయకులు అందరినీ బెదిరించారు ● ప్రతీ భూ ఆక్రమణలో వైసీపీ నేతలు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల కాలంలో మళ్లీ ఎక్స్ వేదికగా చంద్రబాబును లోకేష్ ను టార్గెట్ చేస్తున్న వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి పైన ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. విజయ సాయి రెడ్డి శకుని లాంటి వ్యక్తి అని ఆమె మండిపడ్డారు. ఆదివారం విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

ఇదే సమయంలో విజయసాయి రెడ్డిపైన ఆమె తీవ్రవ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాపాలు బయటపడుతుంటే ఇలా ట్వీట్లు వైసిపి పాపాలు బయట పడుతుంటే ఆ పార్టీ నేతల ట్వీట్లు పెరుగుతున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్థాయిలోని వ్యక్తి పట్ల విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఆమె పేర్కొన్నారు. కాకినాడ పోర్టు వ్యవహారంలో అన్ని విషయాలు బయటకు వస్తున్నాయని, వైసీపీ నేతలు అందరిని బెదిరింపులకు గురి చేశారని హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఏపీలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా మీద సిబిసిఐడి ద్వారా దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్న హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఎక్కడ భూ అక్రమాలు జరిగినా అందులో వైసిపి నేతల పాత్ర ఉంటుందని పేర్కొన్నారు. ఏపీలో వైసీపీ నేతల అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు.

విజయసాయి రెడ్డి తాజా ట్వీట్ దుమారం ఇక విజయ సాయి రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఇష్టం వచ్చినట్టు పోస్ట్ లు పెడుతున్నాడని వంగలపూడి అనిత అసహనం వ్యక్తం చేశారు.

తాజాగా పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న శాఖల అధికారులను టార్గెట్ చేస్తూ సీఎం చంద్రబాబు చేసిన విమర్శలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ తో సాయిరెడ్డిని శకుని అన్న అన్న వంగలపూడి అనిత ఆ ట్వీట్ లో చంద్రబాబు డిప్యూటీ సీఎం విశ్వసనీయతను దెబ్బ తీసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, చంద్రబాబు తన కపట ట్రేడ్ మార్క్ రాజకీయ క్రీడలకు తిరిగి వచ్చాడని ఆ ట్వీట్ లో పేర్కొన్నారు. ఓ రకంగా లోకేష్ కోసం పవన్ క్రెడిబిలిటీ చంద్రబాబు దెబ్బ తీస్తున్నారు అనే విధంగా సాయి రెడ్డి ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ నేపథ్యంలో విజయ సాయి రెడ్డిని శకునితో అభివర్ణిస్తూ వంగలపూడి అనిత ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.

# విశాఖ ఉక్కుపై దోబూచులాట



**● ఆదాయం సమకూరుతున్నా, ప్రైవేటీకరణకు యత్నాలు ● ప్లాంట్ స్థాపనకు రూ.4,890 కోట్లు**

**● డివిడెండ్లు, పన్నుల ద్వారా ప్రభుత్వాలకు సమకూరిన ఆదాయం రూ.52 వేల కోట్లు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వైజాగ్ స్టీల్ప్లాంట్ నుంచి రూ.వేల కోట్లు డివిడెండ్లు తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు నష్టాల నెపం మోపుతున్నాయి. దీన్ని నిజమే అనుకునే వారూ లేకపోలేదు. కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంపై చేస్తోన్న కుట్రలు తెలియనవి కాదు. ఒక మంచి కుక్కపై పిచ్చి కుక్క అని ముద్రవేయడం, జనమంతా అది నిజమేనని అనుకునేలా చేయడం ప్రస్తుత పాలకుల సిద్ధాంతంగా ఉంది. వైజాగ్ స్టీల్ విషయంలోనూ 1,395 రోజుల క్రితం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇదే పని చేశారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ తీవ్ర నష్టాలతో సంక్షోభంలోకి వెళ్లిపోయిందని, దీన్ని భరించలేమని పేర్కొంటూ ఓ రాయి విసిరారు. ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించారు. తమపై నష్టాల పేరిట వేసిన అపవాదును తొలగించుకునేందుకు, ప్లాంట్ను రక్షించుకునేందుకు నాటి నుంచీ ఉక్కు కార్మికులు అవిశ్రాంత పోరాటం చేస్తున్నారు. తొలి నుంచీ విశాఖ ఉక్కుపై మోదీ నేతృఎత్వంలోని బిజెపి ప్రభుత్వం, ఆ పార్టీ పెద్దలు రోత పుట్టించే పాత వాదనలను ముందుకు తెస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రానికి చెందిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గతంలో మాట్లాడుతూ మిగతా సంస్థల కంటే ఇక్కడ అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉన్నారని, నష్టాలను భరించడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాదని, సెయిల్లో విలీనానికి సాంకేతిక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు.

ఆయన వ్యాఖ్యలపై రాష్ట్రం, కేంద్రంలో అధికారంలో భాగస్వామ్య పక్షాలు టిడిపిగానీ, జనసేనగానీ నోరు విప్పలేదు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాంట్ పరిరక్షణకు తీసుకున్న చర్యలు శూన్యమేనని చెప్పాలి. పాలనా పగ్గాలు చేపట్టి ఆరు నెలలైనా ప్రైవేటీకరణ జరగదు అనే మాటనే వల్లె వేస్తున్నారు తప్ప, కేంద్రం నుంచి ఆ మాటను చెప్పించడం లేదు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపి శ్రీభరత్ కూడా ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేందుకు చేసిన ప్రయత్నాలేవీ లేవు.

ప్రభుత్వ పెట్టుబడి నామమాత్రమే

విశాఖ ఉక్కుపై ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి ఎంత? ప్రభుత్వాలకు వివిధ రూపాల్లో ఎంత వెళ్లింది? పొందిన ఆదాయం ఎంత? లాభాలొచ్చినప్పుడు డివిడెండ్లు తీసుకుని, నష్టాలొచ్చినప్పుడు పెట్టుబడి ఎందుకు పెట్టడం లేదు? సహాయం ఎందుకు అందించడం లేదు? అన్న చర్చ కార్మికుల్లోనే కాదు సాధారణ ప్రజల్లోనూ జరుగుతోంది. ఉక్కు పరిశ్రమ ప్రారంభ సమయం 1980వ దశకంలో కేవలం రూ.4,890 కోట్లను మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిగా సమకూర్చింది. 2024 వరకూ కేంద్రానికి డివిడెండ్లు, పన్నుల రూపంలో వైజాగ్ ఉక్కు నుంచి రూ.40 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.12 వేల కోట్లు వెళ్లాయి. తాజాగా జీతాలకు రూ.100 కోట్లు, ప్లాంట్లో విద్యుత్ ఛార్జీల ఖర్చు కింద రూ.80 కోట్లను సైతం కేంద్రం ఇవ్వడం లేదు. లాభాలొచ్చినప్పుడు ఆదాయాన్ని ఆర్జించిన కేంద్ర ప్రభుత్వం నష్టాల ప్రచారంతో రూ.లక్షల కోట్ల విలువైన ఉక్కు పరిశ్రమను అదానీ, అంబానీ, మిట్టల్ లేదా టాటా ఇలా ఎవరికో కట్టబెట్టేయాలన్న ఆలోచనతో ఉంది.బిజెపి చేస్తున్న ఈ కుట్రలను కార్మికవర్గం ప్రతిఘటిస్తోంది.

పూర్తి సామర్థ్యంతో ప్లాంట్ను నడిపితే లాభాల పంట.

వైజాగ్ స్టీల్ప్లాంట్ రూ.20 వేల కోట్లు అప్పు పడిన మాట వాస్తవమే. ప్రారంభం నుంచి ఇప్పటివరకూ సొంత గనులను కేంద్రం ఇవ్వకపోవడంతో వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ గనుల సంస్థల వద్ద ముడిసరుకు కొనాల్సి వస్తోంది. గనులు కేటాయించి పూర్తి సామర్థ్యంతో ప్లాంట్ను నడిపితే అత్యంత సునాయాసంగా ఉత్పత్తి చేసి కార్మికులు ప్లాంట్ను లాభాల బాట పట్టిస్తారు. 2015 నాటికి 120 శాతం రికార్డు ఉత్పత్తి సాధించి రూ.12,963 కోట్లు లాభాన్ని కార్మికులు తెచ్చి చూపించారు. లక్షల కోట్ల రూపాయలను దేశంలోని కార్పొరేట్లకు రుణ మాఫీ చేసిన మోదీ సర్కారు ప్రభుత్వ ఉక్కు పరిశ్రమకు రుణ మాఫీ చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైపెచ్చు రూ.4 లక్షల కోట్ల విలువైన విశాఖ ఉక్కును కేవలం రూ.30 వేల కోట్లకే కట్టబెట్టే కుట్రలకు పాల్పడడం ఆంధ్రప్రదేశ్కు ద్రోహం తలపెట్టడమే.

# నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు,పోలీస్ శాఖ అధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్లో ముందస్తు సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. ఈసమావేశానికి హాజరైన వారిలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు. హాజరైన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఫైనాన్స్) రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎ అండ్ యుడి దానకిశోర్, జిఎడి సెక్రటరీ రఘునందన్ రావు, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ– రవి గుప్తా, రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ –సి.వి ఆనంద్, ఎడిజి, లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్, డిజి ఫైర్ నాగిరెడ్డి, రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు, సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్ కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి.సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ నేటి నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి.గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు.తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల హుందాతనాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ప్రతి అంశంపై సమగ్రంగా చర్చించాలి.గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలి. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలి. గత సమావేశాలకు సంబంధించిన ప్రశ్నలకు పెండింగులో ఉన్న జవాబులను వెంటనే పంపించాలి.సభలో సభ్యులు ప్రస్తావించిన అన్ని అంశాలకు సంబంధించిన సరైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సభకు, సభ్యులకు అందించాలి.సభకు సమర్పించే సమాధాన పత్రాలను ముందుగానే పంపినట్లయితే వాటిని సభ్యులు చదువుకొని సభలో మాట్లాడడానికి, చర్చించడానికి అవకాశం ఉంటుంది. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ బాషలలో ముద్రించి ముందస్తుగా సభ్యులకు అందించితే వారు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుంది.శాఖకు సంబంధించిన చర్చ జరుగు తున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలి. సమావేశాలు జరిగినన్ని రోజులు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలి. ప్రతి శాఖ తరుపున ఒక నోడల్ అధికారిని నియమించాలి. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున చర్యలు తీసుకోవాలి.సభ లోపలితో పాటుగా, పరిసరాలలో కూడా శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే చర్చలు బాగా జరుగుతాయి. సభ్యులు సమయానికి సజావుగా శాసనసభకు చేరుకోవడానికి రహదారులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా సూచించారు.

## పింక్ బాల్ దెబ్బకు

# టీమిండియా ఢమాల్





అడిలైడ్ లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన రెండో టెస్టు మూడు రోజుల్లోనే ముగిసింది. డేనైట్ ఫార్మాట్ లో జరిగిన ఈ పింక్ బాల్ టెస్టు ఫలితంపై ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూశారు. అయితే బ్యాటింగ్ తో పాటు బౌలింగ్, ఫీల్డింగ్ లోనూ రాణించిన ఆస్ట్రేలియా ఈ టెస్టును 10 వికెట్ల తేడాతో గెల్చుకుంది. అదే సమయంలో బ్యాటింగ్ లో విఫలమైన భారత్ ఆ తర్వాత కోలుకోలేకపోయింది. ముఖ్యంగా స్టార్ బ్యాట్స్ మెన్ వైఫల్యం భారత్ కు శాపంగా మారింది. అడిలైడ్ టెస్టులో భారత్ ఓటమితో ఆస్ట్రేలియా ఐదు టెస్టుల సిరీస్ ను 1-1తో సమం చేసింది. అంతటితో అయిపో లేదు. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్లపైనా ఈ ప్రభావం గట్టిగా పడింది. ఐదు టెస్టుల సిరీస్ లో భాగంగా తొలి మ్యాచ్ లో గెలిచి ఆస్ట్రేలియాను డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో వెనక్కి నెట్టిన భారత్.. ఇప్పుడు రెండో మ్యాచ్ లో ఓటమితో మరోసారి రెండో స్థానానికి పడిపోయింది. దీంతో ఆస్ట్రేలియా తిరిగి తన నంబర్ వన్ పొజిషన్ దక్కించుకుంది. మూడు రోజుల్లోనే ముగిసిన పింక్ బాల్ టెస్టో భారత్పై మెరుగైన ప్రదర్శన చేయడం ద్వారా ఆస్ట్రేలియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ 2023-25పాయింట్ల పట్టికలో మళ్లీ నంబర్ వన్ స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా 60.71 పీసీటీ శాతం సాధించి నంబర్ వన్ ర్యాంకుకు చేరింది. మరో వైపు అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో డే-నైట్ టెస్టులో ఓటమితో భారత్ ఏకంగా మూడో స్థానానికి పడిపోయింది. రోహిత్ శర్మ నేతృఎత్వంలోని టీమిండియా ప్రస్తుతం 57.29 పాయింట్ల శాతంతో మూడో స్థానంలో నిలిచింది.

## 17న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

**● ఎయిమ్స్ స్నాతకోత్సవానికి హాజరు**

**● పకడ్బందీగా భద్రతాపర్పాట్లు ● ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ సమావేశం**






ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమానికి డిసెంబర్ 17న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి ఎయిమ్స్ అధికారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్నఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవ కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాల్సి వుందన్నారు. రాష్ట్రపతితోపాటు రాష్ట్రం నుండి అత్యంత ముఖ్యులు కూడా పాల్గొంటున్నందున వారి పర్యటన ఏర్పాట్లతోపాటు భద్రత ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. అనంతరం రాష్ట్రపతి మంగళగిరి ఎయిమ్స్ లోకి వచ్చే ఎంట్రీ, ఎగ్జిట్ రూట్లను పరిశీలించారు. స్నాతకోత్సవంలో రాష్ట్రపతితో పట్టాలు పొందిన వారు తీసుకొనే ఫోటో సెషన్ ప్రాంతాన్ని పరిశీలించి కలెక్టర్ తగు సూచనలు అందించారు. అనంతరం కార్యక్రమం జరిగే ప్రధాన ఆడిటోరియంను పరిశీలించి, అందులో పాల్గొంటున్న ఆహూతుల వివరాలను ఎయిమ్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి అవసరమైన పబ్లిక్ అడ్రసు సిస్టమ్ఎస్ఈడీలను ముందస్తుగానే అమర్చి వాటి కండిషన్లను పరిచూసుకోవాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే వీఐపీలు, అధికారులు, ప్రముఖుల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తగు సూచనలు చేశారు. రాష్ట్రపతి పర్యటన సమీపిస్తున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, అకాడమీ డీన్ శ్రీమంతకుమార్ రాస్, పీఆర్వో డాక్టర్ వంశీకృఎష్ణ, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్.కే. సిన్హా, డిసిహెచ్ ఎస్. మయానా మజీదా, ఆర్ అండ్ బీ ఈఈ విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతిపై ఉన్మాది కత్తి దాడిపై మంత్రి సీరియస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్ కడప జిల్లా వేముల మండలం కొత్తపల్లిలో యువతిపై ఉన్మాది కత్తితో దాడి చేసిన ఘటనపై ఇన్ చార్జి మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే ఇన్ చార్జి ఎస్పీ విద్యాసాగర్ తో ఆమె ఫోన్లో మాట్లాడారు. పరారీలో ఉన్న నిందితుడిని తక్షణమే అదుపు లోకి తీసుకోవాలని ఆదేశించారు. కఠిన శిక్ష పడేలా చూడాలని ఎస్పీకి స్పష్టం చేశారు. తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువతికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిందితుడు ఎంతటివాడైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టం చేశారు.

అసలేం జరిగింది..

తన ప్రేమను అంగీకరించడం లేదని కడప జిల్లా వేముల మండలం కొత్తపల్లి గ్రామంలో నిన్న ఓ యువతిపై ప్రేమోన్మాది దారుణానికి ఒడిగట్టాడు. గ్రామానికి చెందిన చెందిన యువతిపై కుళ్లాయప్ప అనే యువకుడు కత్తితో దాడికి తెగబడ్డారు. ఇంట్లో ఎవరు లేనిది చూసి, యువతి ఒంటరిగా ఉన్న సమయంలో ఇంట్లోకి దూరి కత్తితో దారుణంగా పొడిచి పరారయ్యాడు. ఇంట్లో విగత జీవిగా పడి ఉన్న యువతిని చూసిన కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. యువతిని పరీక్షించిన వైద్యులు బాధితురాలిపై 11 కత్తి పోట్లు ఉన్నట్లు గుర్తించారు. యువకుడు మద్యం మత్తులో ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని అనుమానిస్తున్నారు. అయితే కుళ్లాయప్ప ఆ యువతిని కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని, తన ప్రేమను అంగీకరించనందుకే ఈ దాడికి పాల్పడ్డాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.

# కలెక్టర్ల సదస్సు తేదీల్లో మార్పు

అమరావతి: రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 10, 11 తేదీల్లో జరగాల్సిన కలెక్టర్ల సదస్సు( తేదీల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ నెల 11. 12 తేదీల్లో జరుగుతుందని మంత్రులు, అధికారులకు ప్రభుత్వం నుంచి సమాచారం అందింది. అమరావతిలోని సచివాలయంలో 11న ఉదయం 11.గంటలకు సదస్సు ప్రారంభం అవుతుందని తెలిపింది. 12న రాష్ట్ర , జిల్లా, నియోజకవర్గ స్థాయి విజన్ డాక్యుమెంట్ల ను సీఎం చంద్రబాబు విడుదల చేయనున్నారు.

# నేడే టీచర్ ఎమ్మెల్సీ ఫలితం

**● కాకినాడ జేఎన్టీయూలో ఓట్ల కౌంటింగ్ ● కౌంటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ● 14 రౌండ్స్‌లో 9 టేబుల్స్‌పై ఓట్ల లెక్కింపు**

**● బరిలో ఐదుగురు అభ్యర్థులు**

కాకినాడ : ఏపీలో డిసెంబర్ 5న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఉపఎన్నిక ఫలితాలు డిసెంబర్ 9 వెలువడనున్నాయి. టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేవు కాకినాడ జేఎన్టీయూలో జరిగే టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షించారు. 14 రౌండ్స్లో 9 టేబుల్స్లో అధికారులు ఓట్లను లెక్కించనున్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక బరిలో ఐదుగురు అభ్యర్థులు నిలిచిన విషయం విదితమే.

ఈ ఉపఎన్నికలో 16,737 ఓటర్లలో 15,490 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో స్పష్టమైన మెజారిటీ రాకపోతే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నెల 5న జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. ఈ నెల 12వ తేదీతో ఎన్నికల కోడ్ ముగియనుంది. గత ఎన్నికల్లో యూటీఎఫ్ తరవున గెలిచిన షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మృఎతిచెందడంతో ఈ ఉప ఎన్నికను నిర్వహించారు.

## అమ్మకు వందనం అంటూ తల్లిదండ్రులకు సున్నం

**చంద్రబాబుపై మరోసారి అక్కసు వెళ్లగక్కిన జగన్**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి అక్కసు వెళ్లగక్కారు. పబ్లిసిటీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ట్విట్టర్(ఎక్స్) వేదికగా జగన్ ట్వీట్ చేశారు. సహజంగా ప్రతి స్కూల్లో జరిగే పేరెంట్స్ కమిటీ సమావేశాల పేరు మార్చి, ఆ సమావేశాలు ఏదో ఇప్పుడే జరుగుతున్నట్లుగా, వాటిని ప్రచార వేదికలుగా మార్చుకుని సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం చేస్తున్న స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది. వైఎస్సార్సీపీ హయాంలో ఎంతో కష్టపడి తీర్చిదిద్దిన ప్రభుత్వ స్కూళ్లను, విద్యారంగాన్ని ఒకవైపు నాశనం చేస్తూ, అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాసి, వారిని దగాచేసి, మళ్లీ ఇప్పుడు రొటీన్గా జరిగే పేరెంట్స్ సమావేశాలపై పబ్లిసిటీ చేయించుకోవడం, ఈ ప్రపంచంలో ఒక్క చంద్రబాబు మాత్రమే ఇలాంటి మోసాలు చేయగలరు. ఇంతటి నటనా కౌశల్యం చంద్రబాబుకే సొంతం అని జగన్ విమర్శించారు. టీచర్లు- విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు కొత్తేమీ కాదు. క్రమం తప్పకుండా గతంలోనుంచీ జరుగుతున్నవే. వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ విద్యారంగానికి పూర్తి జవసత్వాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ప్రతి విప్లవాత్మక మార్పులోనూ, అమలు చేసిన ప్రతి సంస్కరణలోనూ పిల్లల తల్లిదండ్రుల ఆలోచనలు, వారి భాగస్వామ్యాన్ని తీసుకున్నాం. 15,715 పాఠశాలల్లో మొదటి విడత, 22,344 పాఠశాలల్లో మలివిడత నాడు-నేడు పనులన్నీ తల్లిదండ్రుల కమిటీల భాగస్వామ్యంతోనే జరిగాయి. అప్పట్లో పిల్లలందరికీ ఇంగ్లిషు మీడియంలో బోధన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా పేరెంట్స్ కమిటీలు సంపూర్ణంగా ఆమోదించి తీర్మానాలు చేశాయి. ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్స్ మెయింటనెన్స్ ఫండ్, స్కూల్ మెయింటనెన్స్ ఫండ్ నిర్వహణలో తల్లిదండ్రులదే ముఖ్య భూమిక. ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో ఈవిధంగా తల్లిదండ్రులు తమ వంతు పాత్ర పోషించారు. ఇప్పుడు ఈ సమావేశాలకు కొత్త టైటిల్స్ పెట్టి, ఓవైపు విద్యారంగాన్ని నాశనంచేస్తూ, మరోవైపు తామేదో కొత్తగా చేస్తున్నామనే భ్రమ కల్పించడానికి చంద్రబాబు, కూటమి నాయకులు ప్రయత్నిస్తున్నారు. మరొక విశేషం ఏంటంటే.. పేరెంట్స్ కమిటీ సమావేశాలకు దాతలనుంచి చందాలు, సామగ్రిని తీసుకోవాలని ఏకంగా సర్క్యులర్ పంపడం అని జగన్ తెలిపారు.

సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం | 9 డిసెంబర్ 2024 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 48
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్య ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం నవమి రా.3.25 వరకు, పూర్వాభాద్ర మ.1.16, వర్జ్యం రా.1.14 నుంచి 11.44 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.17 నుంచి 1.01 వరకు తిరిగి మ.2.28 నుంచి 3.12 వరకు



## నేడు తెలంగాణ తల్లి
# విగ్రహావిష్కరణ

- విగ్రహావిష్కరణకు భారీగా ఏర్పాట్లు పూర్తి
- రేవంత్ సర్కార్ ఏడాది పాలన-గూస్ బంప్స్ తెప్పించే వీడియో సాంగ్ రిలీజ్
- సోనియా గాంధీ అనారోగ్యం కారణంగా రాకపై రాని క్లారిటీ
- ఢిల్లీ నుంచి పార్టీ అధిష్టాన పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం



7 లో

## మనబడి మాస పత్రికను
# ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

- విద్యార్థులు, ఉపాధ్యాయులకు కరదీపిక 'మనబడి'
- సమగ్ర శిక్షా పథక రాష్ట్ర సంచాలకులు బి శ్రీనివాసరావు



2 లో

# నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు

నేటి నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి.గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు.



వివరాలు-2లో

# దేశవ్యాప్తంగా సీబీఐ దాడులు

- భారీ మొత్తంలో నగదు స్వాధీనం
- ఒడిస్సా, పశ్చిమ బెంగాల్లో దాడులు
- పలువురు కంపెనీల అధినేతలు, కాంట్రాక్టర్లే లక్ష్యం
- స్వాధీనం చేసుకున్న డబ్బుకు లెక్కలు తేల్చేందుకు దర్యాప్తు చెస్తామన్న అధికారులు

వివరాలు-6లో



# శంభు సరిహద్దు ఉద్రిక్తం

- రైతులు ఢిల్లీ వెళ్ళేందుకు పోలీసుల అభ్యంతరం
- రైతులు, భద్రతా దళాల మధ్య పరిస్థితి ఆందోళకరం
- మాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కయ్యిందని ఆరోపణలు
- రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగం



6 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## విజయవంతంగా
# ప్రజా పాలన



7 లో

- ప్రజలతో కొన్ని విషయాలు పంచుకోవాలని అనుకుంటున్నా
- తెలంగాణ ప్రజలకోసం సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్..

ప్రజాపాలన మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నా ప్రజలతో కొన్ని విషయాలు పెంచుకోవాలని అనుకుంటున్నానని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## అసద్ పని
# అయిపోయింది



6 లో

- అతడిపై రష్యా, ఇరాన్ను ఆసక్తిలేదు
- అతడి పై రష్యా, ఇరాన్ను ఆసక్తిలేదు
- ఉక్రెయిన్ యుద్ధమే దానికి కారణం
- అసద్ ను కాపాడేందుకు రష్యా కు లేదు ఆసక్తి

# 17న రాష్ట్రపతి పర్యటన

- ఎయిమ్స్ స్నాతకోత్సవానికి హాజరు
- పకడ్బందీగా భద్రతాపర్పాట్లు
- ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ సమావేశం

మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ప్రధమ స్నాతకోత్సవ కార్యక్రమానికి డిసెంబర్ 17న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి ఎయిమ్స్ అధికారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్నఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవ కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాల్సి వుందన్నారు.



2 లో

## అంతా ఇంతే!




ఈసారైనా మీరు అసెంబ్లీ సమావేశాలకు వెళితే పాయేది కదా

# కేసీఆర్‌ది తుగ్లక్ పాలన

- రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన కేసీఆర్
- పోలీసులను కార్యకర్తలుగా వాడిన గత ప్రభుత్వం
- ఫోన్ టాపింగ్ చేయించడం
- డబ్బుల మూటలు పట్టుక వచ్చిన వారికే పోస్టింగులు
- ధర్నా చౌక్ ఎత్తివేసి ప్రశ్నించే గొంతుకులను అణిచవేసిన ప్రభుత్వం
- రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



7 లో

## శకుని లాంటి వ్యక్తి
# విజయసాయి రెడ్డి

- హోంమంత్రి అనిత విమర్శలు
- కాకినాడ పోర్టు అక్రమాలు వెలుగులోకి రాకుండా విజయసాయి రెడ్డి ప్రయత్నాలు
- వైసీపీ నాయకులు అందరినీ బెదిరించారు
- ప్రతీ భూ ఆక్రమణలో వైసీపీ నేతలు



2 లో

## పింక్ బాల్ దెబ్బకు
# టీమిండియా ఢమాల్



2 లో

అడిలైడ్ లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన రెండో టెస్టు మూడు రోజుల్లోనే ముగిసింది. డేనైట్ ఫార్మాట్ లో జరిగిన ఈ పింక్ బాల్ టెస్టు ఫలితంపై ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూశారు. అయితే బ్యాటింగ్ తో పాటు బౌలింగ్, ఫీల్డింగ్ లోనూ రాణించిన ఆస్ట్రేలియా ఈ టెస్టును 10 వికెట్ల తేడాతో గెల్చుకుంది. అదే సమయంలో బ్యాటింగ్ లో విఫల మైన భారత్ ఆ తర్వాత కోలుకోలేకపోయింది.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 9 డిశంబర్ 2024
suryaeditpage@gmail.com

## ఆరేడడుగులే!!



జీవన వాసంతంలో
అరుదైన గమ్యందారిని
రమ్యంగానే దొరకబుచ్చుకొని
ప్రియంగానే ప్రయాణిస్తూ బాటసారి!
పులకించే ప్రేక్షకవనాలను
కూసేకోయిల్ల పొగడ్తలను
సందరాభిమాన విరులను
సువాసనల సంపదలనుజూచి..
ఉత్సాహంతో ఉరకలేస్తూ
ఘనకీర్తినార్జించిన మేధస్సుతో
అవరోధాలను అధిగమించి
తారాతీరపుగమ్యంజేరే ఆశలో..!
నడకల్ని దహించే గ్రీష్మాలు
కలల్నిముంచి దోచుకెళ్లే వర్షాకాలం
యోచనల్ని మొద్దుబార్చే హేమంతం
కోర్కెలనిరాల్చే శిశిరాలుండేననీ మరిస్తే%
తారలసరసకు చేరినవీరుల
అడుగులజాడలు ఒడిచిపట్టకపోతే
ఊహలసౌనతీగ నింగినంటినా
బ్రతుకెదుగుతీరందర్లా ఆరేడడుగులేనేమో?
మధుమాసమే శాశ్వతమనుకొని
ఆశలపల్లకిలో హమేశా ఊరేగితే
విద్వత్తుకు విడువక సానపెట్టుకోకపోతే
ఆరేడడుగులుమించి జీవితమెదగదేమో??!

**-రవి కిశోర్ పెంట్రాల, లాంగ్లీ, లండన్!**
**0044-07703327908**

## జై కిసాన్...



నాలుగు వేళ్ళు ఒక్కటై ఆకలి తీర్చు వేల
అమ్మ ప్రేమ వెంట గుర్తుకొచ్చేది,
నాన్న పడ్డ కాయ కష్టం పిదప
అనునిత్యం మనసు తలచుకొనేది,
పుట్టింది మొదలు, గిట్టేంత వరకు
మిన్ను వైపు చూస్తూ మన్నును నమ్ముకొనే
ఏకకై వ్యక్తి...మట్టి మనిషిగా పేరొందిన
మన ఇంటి వ్యక్తి. మనసున్న వ్యక్తి.
స్వార్థం అన్న పదాన్ని నిస్వార్థంగా వెనక్కు నెట్టి,
సర్వం కోల్పోయినా కూడా సహనం వీడడు
కోపం వస్తున్నా శాంతి గీతం ఆపడు.
శత్రువుకైనా శక్తిని ఇచ్చే వాడు
వానా వంకల నడుమ ,దుమ్ము ధూళి ల మధ్య
తెల్లటి అన్నం పెట్టే తెగువున్న వాడు.
ధాన్యాగారం నిండటానికి తన ధనాగారాన్ని
లెక్కచేయక వదిలిపెట్టే వాడు.
ఎంత చెప్పినా తక్కువ
ఎంత పొగిడినా తీరని మక్కువ
రైతు కష్టం తెలియాలంటే రైతుగానే పుట్టాలి
పట్టెడు అన్నం చేతికి ఇవ్వడానికి
పురిటి నొప్పులనే పడి నిలవాలి.

**సింగంపల్లి శేష సాయి కుమార్**
**8639635907**

## చేనేత బ్రతుకులు !



మగ్గం పై ఆధార పడే
చేనేత బ్రతుకుల్లో
వెలుగులేవి
విలువైన పట్టు చీరలు
కొలువైన సమస్యలు
మగ్గం పగ్గం పై నేతనేయు
చేనేత కార్మికులు
మహిళలకు నచ్చే పట్టు చీర
మగువలు మెచ్చే పట్టు చీర
వివాహాది శుభ కార్యాలకు
ఈ పట్టు చీరల సౌభాగ్యం
అద్భుతం అందుకే ఆదుకోండి
చేనేత పరిశ్రమను
పరిరక్షించే చర్యలు చేపట్టాలి
కేంద్ర, రాష్ట్ర,ప్రభుత్వాలు ఆదుకోవాలి
అప్పుల బాధ తో ఆలమటిస్తూ
చేనేత కార్మికులు
ఆత్మ హత్యలకు పాల్పడకండి
అగ్గిపెట్టె లో పట్టుచీర
అద్భుతం ఈ నైపుణ్యం
చేనేత పరిశ్రమ
పూర్వ వైభవం సంతరించుకోవాలి!
అందుకు ముందడుగు వేయాలి!

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**
**6300546700**

## యుద్ధం అంచున ప్రపంచం



మరో ప్రపంచ యుద్ధం ముంచుకొస్తోంది
కమ్యూనిస్ట్ కంట్రీస్ ఒకవైపు
క్యాపిటలిస్ట్ కంట్రీస్ ఒకవైపు
ఏ వైపు లేని దేశాలు మరొకవైపు
ప్రపంచమంతా కూటమిలుగా విడిపోయింది
ఎవరి కోసం ఈ యుద్ధం???
ఎందుకోసం ఈ యుద్ధం???
ఆధిపత్యం కోసమా???
భూమి కోసమా???
భుక్తి కోసమా???
లేక విముక్తి కోసమా???
ఫైటర్ జెట్ విమానాలు నుంచి
దూసుకొస్తున్న రాకెట్ లాంచర్లు
కూలుతున్న ఎత్తయిన భవనాలు
శిథిలాల నడుమ నలుగుతున్న దేహాలు
ఛిద్రమైన శరీర భాగాలతో శవాల కుప్పలు
తెగి పడిన దేహాలతో
ఆకాశాన్నంటిన ఆర్తనాదాలు
అనాథలైన శిశువులు
అంధకారంలో ప్రపంచం భవిష్యత్
నేలని తాకిన బాంబులు విస్ఫోటనం చెంది
ఎగసి పడుతున్న దూళి కణాల అణువులు
సూర్య కిరణాలని అడ్డుకొని
ప్రపంచాన్నంతటిని చీకట్లలోకి నెట్టివేశాయ్
ఓ యుద్ధమా
అందరూ అగ్నికి ఆజ్యం పోసి
నిన్ను ఎగదోసేవారే కానీ
నిన్నెవరూ ఆపే వారే లేరా
%ప్రపంచాన్ని కళ్ళున్నా కబోధిని చేసేశావ్%

**-కోనేటి నరేష్, 8499847863**

## అసామాజిక వేదికలు



బూతులు వండివార్చే బద్మాష్‌లు
రోతను పోషించే సుద్దపూసలు
లైకులు గుంజే రాక్షస రాబందులు
యూట్యూబుల్లో దూరే యుముళ్లు
సంస్కార హంతక శాడిస్టులు
దొంగ అకౌంట్ల తస్కరాసురులు
నకిలీ ముఖాల నరకాసు(రు)లు
పిట్టగూట్లో మొరిగే గలీజు గాడిదలు
అవిశ్రాంత రోత రాతల పందికొక్కులు
వాట్సప్ తెరల్లో అశ్లీల వాంతులు
ఫేస్‌బుక్కుల హాకింగుల కింగులు
గొట్టం పట్టుకొని రోత కూతలు
వెగటు మల్టీ మీనింగ్ డైలాగులు
బూతు మాటల మూటల మిత్రులు
కొత్త రోత మేతలు వేస్తున్న బూతుగాళ్లు
కుటుంబానికీ పాకిన అసహ్య కూతలు
డిజిలాభివృద్ధికి చిహ్నాలా..
బండబూతులకు కేంద్రాలా..
నేటి (అ)సామాజిక మాధ్యమాలు
ఓటిటి ఒలకబోసే మూర త్వాలు
మంచినీళ్లు తాగినంత తేలికగా..
వదులుతున్న అశ్లీల బురదలు
జుగుప్సాకర పోకిరీ పోస్టులు
నీచాతినీచమైన కంపు వార్తలు
సామాజిక విలువలే సర్వనాశనాలు
లక్ష్మణరేఖలు చెదిరిన తల్లి కొడుకులు
అంధఃపాతాలానికి జారిన విలువలు
దండనీతి కొరడాతో సోషల్ సైకోలకు..
పెట్టాలి ఒళ్లంత చురకల వాతలు
సోషల్ మీడియా పట్టాలి సంక్షేమ గొడుగులు !

**మధుపాళీ , 949700037**

# దక్షుడి యాగాన్ని ధ్వంసం చేసిన రుద్రుడి చరిత్ర



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

బ్రహ్మజ్ఞాన సంపన్నులైన బ్రహ్మలు చేసిన సత్ర యాగంలో శివుడిని దక్షుడు, అతడి మార్గాన్ని అనుసరించే బ్రాహ్మణులను నందీశ్వరుడు, ఆ నందీశ్వరుడిని భృగుమహర్షి ఒకరినొకరు శపించుకుని ఎక్కడివారక్కడికి వెళ్ళిపోయారు. దక్షుడికి, ఈశ్వరుడికి మధ్య పరస్పర విరోధం చాలాకాలం కొనసాగింది. ఈ వైరం నేపథ్యంలో ప్రజాపతులందరి మీద అధినాయకత్వాన్ని వహించాడు దక్షుడు. రుద్రహీనమైన 'వాజపేయం' అనే యజ్ఞాన్ని చేశాడు. ఆ తరువాత 'బృహస్పతి సవనం' అనే యజ్ఞం చేయడానికి ఉపక్రమించాడు. ఆ యజ్ఞాన్ని చూడడానికి మునులు, ప్రజాపతులు, దేవతలు, మహర్షులు సతీసమేతంగా వచ్చారు.వారంతా తమ దీవెనలిచ్చి, ఆయన చేసిన పూజలను అందుకున్నారు. ఇదంతా దక్షుడి కూతురు, ఈశ్వరుడి భార్య సతీదేవి దృష్టికి వచ్చింది. దంపతులు-దంపతులుగా దేవ, గంధర్వ, కిన్నర, కింపురుషులు ఆకాశమార్గాన అక్కడికి పోవడం చూసింది ఆమె. ఈ విషయాన్ని భర్తకు చెప్పి అక్కడకు తాము ఇద్దరం వెళ్దామని అన్నది సతీదేవి. తండ్రి, గురువు, స్నేహితుడు, ప్రభువు అయిన వారి గృహాలకు పిలవకుండానే సజ్జనులు వెళ్తారు కదా! అన్నది. సత్రయాగంలో జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ శివుడు, కుటిలులైన దుర్జనులున్న ఇంటికి బంధుత్వాన్ని పాటించి వెళ్లడం వినయ సంపన్నులకు అనుచితం అన్నాడు సతీదేవితో. ఇష్టమైన బంధువులు మనస్సుకు తగిలేట్లు దుర్భాషలాడితే అవి బాధకలిగిస్తాయని కూడా అన్నాడు. ఆమె దక్షుడి ప్రియ పుత్రిక అయినప్పటికీ, తన భార్య అయిన కారణాన, ఆమె తండ్రి గౌరవాన్ని పొందలేదని చెప్పాడు. తన మాటలు అతిక్రమించి ఒకవేళ ఆమె అక్కడికి వెళ్లితే, ఆమెకు పరాభవం కలుగుతుందని హెచ్చరించాడు.

భర్త ఇంత చెప్పినప్పటికీ, తండ్రిని చూడాలన్న కోరికతో సతీదేవి పుట్టింటికి వెళ్లింది. ఆమె వెంట వేలాది రుద్రుడి అనుచర గణం కూడా వెళ్లింది. నందీశ్వరుడు ముందు నడిచాడు. అంతా కలిసి యజ్ఞం జరిగే ప్రదేశం దిక్కుగా ప్రయాణించారు. యజ్ఞశాలను సమీపించింది సతీదేవి. ఆమెను అక్కడ తల్లి, తోబుట్టువులు తప్ప మిగిలిన వారెవ్వరూ పలకరించలేదు. తల్లి, పినతల్లి ఆమెను కౌగలించుకుని క్షేమ సమాచారాలు అడిగారు. తండ్రి పలకరించనందుకు మౌనంగా వుండిపోయిందామె. తండ్రి అనాదరణకు గురైన ఆమె బాధను చూసి, కోపంతో, భూత గణాలు ఆవేశపడ్డాయి. దక్షుడిని హతమారుస్తామంటూ లేచిన గణాలను సతీదేవి వారించింది. తన రోషాన్ని వ్యక్తం చేస్తూ, తండ్రి ఈశ్వరుడి పట్ల పాపబుద్ధితో దోషాన్ని ఆపాదించాడనీ, ఆయన లాంటి వారు మహాత్ములను నిందించడం ఆశ్చర్యం కాదనీ, బ్రహ్మాది దేవతలు ఆయన పాదపద్మాలను ఆశ్రయిస్తారనీ, దుష్టబుద్ధితో ఈశ్వరుడిని నిందించిన ఆయన కూతురునని అనిపించుకోవాలని లేదనీ, ఆయన వల్ల సంప్రాప్తించిన శరీరాన్ని విడిచి పరిశుద్ధురాలినవుతాననీ అన్నది.

ఈ విధంగా మాట్లాడి యజ్ఞసభా మధ్యలో నిలబడి, శరీర త్యాగం చెయ్యాలని భావించి, దేహాన్ని విడిచి పెట్టాలనే ఆలోచనతో యోగాగ్నిని రగుల్కొలిపింది. యోగ సమాధిలో జన్మించిన అగ్నిలో ఆ క్షణమే దగ్ధమైపోయింది సతీదేవి. ఇది చూసిన రుద్రుడి అనుచరులు దక్షుడిని చంపడానికి పూను కున్నారు. అప్పుడు అక్కడే వున్న భృగుమహర్షి హోమం చేసి, ఋభులనే వేలాది దేవతలను సృష్టించగా, వారు, రుద్ర గణాలను పారద్రోలారు. జరిగిన విషయమంతా వివరంగా శివుడికి చెప్పాడు నారదుడు. శివుడికి పట్టరాని కోపం వచ్చింది. జటాజూటం నుండి ఒక జడను పెరికి భూమ్మీద విసిరికొట్టాడు. అందులోనుండి లోక భయంకరుడైన వీరభద్రుడు రుద్రుడి ప్రతిబింబంలాగా ఉద్భవించాడు. తానేంచెయ్యాలో ఆజ్ఞాపించమని అడిగిన వీరభద్రుడిని, దక్షయజ్ఞాన్ని ధ్వంసం చేసి, దక్షుడిని సంహరించమని చెప్పాడు శివుడు. ఆయన యజ్ఞవాటికకు చేరుతుంటే, భయంకరమైన కారుచీకటి కమ్మింది. దూళిపుట్టింది. ప్రభంజనం వీచింది. అప్పుడు అక్కడు న్న వారంతా దక్షుడితో సహా భయపడ్డారు. సతీదేవికి కీడుచేసిన దక్షుడి పాపకృత్యపు ఫలమే ఈ చీకటి అని అక్కడి స్త్రీలన్నారు. అనవసరంగా రుద్రుడికి కోపాన్ని కలిగించాడు దక్షుడని అన్నారు. అదే సమయంలో రుద్రుడి అనుచరగణం యజ్ఞవాటికను తారుమారు చేశారు. అంతా విధ్వంసం కలిగించారు. యజ్ఞ సదస్సులోని దేవతలను, ఋత్విక్కులను నానారకాలుగా బాధ పెట్టారు. భగుమహర్షి కళ్ళుపీకాడు నందీశ్వరుడు. భృగుమహర్షి మీసాలు పెరికాడు వీరభద్రుడు. అంతటితో ఆగకుండా, వీరభద్రుడు సాటిలేని మహాదర్పంతో చెలరేగి దక్షుడిని పడతోసి, కంఠాన్ని నులిమి, శిరస్సును తుంచి, మహాకోపంతో దక్షిణాగ్నిలో హోమం చేశాడు. ఇలా వీర భద్రుడు శివుడి ఆజ్ఞానుసారం దక్షయజ్ఞాన్ని ధ్వంసం చేసి కైలాసానికి వెళ్లిపోయాడు.

ఇదంతా దేవతలు బ్రహ్మదేవుడికి చెప్పి ఆయనకు మొరపెట్టుకున్నారు. వారు పరమేశ్వరుడి విషయంలో చేసిన తప్పును ఎత్తి చూపిస్తూ, బ్రహ్మదేవుడు, వారిని వెళ్లి ఆ శివుడినే కలిసి, ప్రార్థించమని సలహా ఇచ్చాడు. బ్రహ్మ కూడా వాళ్లతో కలిసి వస్తాననన్నాడు. అలా, వారంతా కైలాసాన్ని దర్శించారు. అక్కడ వారు శత యోజనాల పొడవు, డబ్బై అయిదు యోజనాల వెడల్పున్న ఒక వట వృక్షాన్ని చూశారు. అక్కడే ధర్భాసనం మీద కూర్చున్న ఈశ్వరుడిని చూశారు. బ్రహ్మాది దేవతలు ఆయన్ను చూడగానే, దక్షిణామూర్తి రూపుడైన ఆయన్ను స్తుతించారు. స్తుతించి ఇలా అన్నారు:

'యజ్ఞభాగాన్ని పొందే అర్హతగల నీకు యజ్ఞాభగాన్ని సమర్పించక పోవడం వల్ల, నీవల్ల ధ్వంసం చేయబడి, అసంపూర్ణంగా మిగిలిపోయిన ఈ దక్షుడి యాగాన్ని మళ్లీ ఉద్ధరించి, దక్షుడిని పునఃజీవితుడిని చెయ్యాలని ప్రార్థన. భగుడికి నేత్రాలు, భృగుమహర్షికి మీసాలు, పూషుడికి దంతాలు ప్రసాదించు. అవయవాలు కోల్పోయిన దేవతలను అనుగ్రహించు. మిగిలిన యజ్ఞాన్ని పరిపూర్తి చేసి ఈ యాగాన్ని నీ యజ్ఞ భాగంగా స్వీకరించు'.



### శ్రీ మహాభాగవత కథ-14

బ్రహ్మాది దేవతలు కోరిన విధంగానే శివుడు చేశాడు. ఆ తరువాత ఇంద్రాది దేవతలు, ఋషులు వెంటరాగా బ్రహ్మ దేవుడు రుద్రుడిని తీసుకుని దక్షయజ్ఞ వాటికకు వచ్చాడు. దక్షుడిని గొర్రెతల వాడిగా చేయడంతో, అతడు నిద్ర నుండి లేచినవాడిలాగా లేచి సంతోషించాడు. రుద్రుడిని ద్వేషించడం వల్ల కలిగిన పాపాల నుండి విముక్తి పొందాడు. అప్పుడు తన కూతురు సతీదేవి గుర్తుకు వచ్చింది. శివుడిని స్తుతించాడు. తనను క్షమించమని వేడుకున్నాడు. ఆ తరువాత యజ్ఞకార్యాన్ని నిర్వహించడానికి సిద్ధమయ్యాడు. యజ్ఞపరిసమాప్తి అవుతుంటే, సర్వేశ్వరుడైన శ్రీమన్నారాయణుడు ప్రసన్నుడయ్యాడు. అక్కడ ప్రత్యక్షమయ్యాడు. ఆయన్ను చూసి బ్రహ్మ, ఇంద్రుడు, శివుడు, దేవతలు, అగ్నిదేవుడు, గంధర్వులు, విద్యాధరులు, బ్రాహ్మణులు మొదలైనవారంతా భక్తితో నమస్కారం చేశారు. స్తోత్రం చేశారు. ఋత్విక్కులు స్తుతించారు. దక్షుడి భార్యైన ప్రసూతి రక్షించమని వేడుకుంది. లోకపాలకులు స్తుతించారు.

ఇలా సమస్త జనులు హరిని కీర్తిస్తుంటే, రుద్రుడు ఆటంకపరచిన దక్షుడి యజ్ఞాన్ని శ్రీహరి పూర్తి చేశాడు. దక్షుడిని చూసి తాను తృప్తి చెందానని అన్నాడు. ఆ తరువాత దక్షుడు శ్రీహరిని పూజించాడు. యజ్ఞానికి అంగభూతమైన మరికొన్ని యాగాలను చేశాడు. దేవతలను, రుద్రుడిని పూజించాడు. ఆ తరువాత శ్రీమహావిష్ణువు, శివుడు తమ-తమ నివాసాలకు వెళ్లిపోయారు.

దక్షుడి కుమార్తె సతీదేవి పూర్వదేహాన్ని వదిలి, హిమవంతుడి పుత్రికగా మేనకకు జన్మించి, ఈశ్వరుడిని వరించింది. ఇది దక్షుడి యాగాన్ని ధ్వంసం చేసిన రుద్రుడి చరిత్ర.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# తనలో తాను వెతుకునే మనో దర్పణం

ఎన్నో పురిటి నొప్పులు భరిస్తేనే ఓ బిడ్డకు జన్మనిస్తుంది తల్లి. ఎన్నో ఉలి దెబ్బలు తట్టుకుంటేనే ఒక శిల శిల్పంగా మారుతుంది. తన జీవిత పోరాటంలో ఎన్నో ఆటుపోట్లు,ఎత్తు పల్లాలను చూస్తూ పెరిగిన చెల్లూరు సాంబమూర్తి గారు ఎక్కడో తన మది అంతరాల్లో దాగున్న అభిరుచిని అక్షరాలుగా మలిచి "మనోదర్పణం" అనే కవితా సంపుటిగా మన ముందుంచారు. దీనికి ముందుమాటలు రాసిన ప్రముఖ సినీ, టీవీ గీతరచయిత మౌనశ్రీ మల్లిక్ అతని కవిత్వం ఒక అగ్ని గుండంగా ఎగిసిపడుతుందని చెప్పగా, ప్రముఖ కథ,నవలా రచయిత శిరంశెట్టి కాంతారావు గారు ఇతని కవిత్వం సూక్ష్మములో మోక్షం చూపించిందని అనగా, తన అక్షరాలతో మంచితనానికి అద్దం పట్టిన కవిత్వం అంటూ ప్రముఖ కవి, రచయిత గరిమెళ్ళ నాగేశ్వరరావు గారు కవి యొక్క కవిత్వపు స్పృహను ప్రోత్సహించారు.

సాంబమూర్తి గారి మనో దర్పణాన్ని పరిశీలించినట్లయితే "స్వయంకృతాస్త్రం" కవితతో భగత్ సింగ్,అల్లూరి గార్లు దేశం కోసం చేసిన త్యాగాల గురించి చెబుతూ కవిత చివర్లో నేను ఓటు బిక్షం వేశాను. ఆ బిక్షమే నా బ్రతుకును మట్టిపాలు చేస్తుందని నాకెలా తెలుస్తుంది అని ప్రశ్నించారు. అమాయకపు ఓటర్లు తమ భవిష్యత్తు అభివృద్ధి అనే వెలుగు దారి చూపుతోందని నమ్ముతారు. వారు ఊహించింది తలకిందులవుతుంది. వారి ఆశలను, నమ్మకాన్ని,పాలకులు ఉరి తీసున్నారని అందుకే ఓటు వేస్తున్నప్పుడే భ్రమమలకు లోనుకాకుండా సరైన నాయకులను ఎన్నుకోవాలని చెప్పారు.

**"ఎదగటమంటే.."** అనే కవితలో మన మూలలను మరచిపోకుండా, పాదాల మీదే నడుస్తూ, మమతానురాగాలు చుట్టుకొని, ప్రేమానురాగాలు అల్లుకుంటూ, మానవత్వపు ఆనవాళ్ళను మరచిపోకుండా ప్రక్కనున్న వారితో మాటలు కలుపుతూ, మనసు పొరల్లో పెరిగిన దూరాలను తగ్గించుకొని అహంను దూరం చేసుకొని బ్రతుకును బంగారుమయం చేసుకోవటమే అని హితవు పలికారు.

**ఆ ఇంట్లో నలుగురే /ప్రతి ఒక్కరికీ /ముగ్గురు శత్రువులు!/** నేటి స్వార్థం అంటిన మనసులు చాలా ఇరుకై.ఎవరికి వారై అన్నట్లు ఈర్ష్య, ద్వేషాలతో జీవిస్తూ ప్రక్కవారి,బంధువుల ఎదుగుదలను కూడా తట్టుకోలేని వారిగా మారిపోయాయంటూ వాపోయారు.



**మనమంతే /వర్షం ఆగిపోయాక /గొడుగును భారంగానే /భావిస్తాం.** ఈ మినీలో కవి నేటి మనిషి యొక్క నైజం బయటపెట్టారు. వర్షం ఆగాక గొడుగు ఎలా భారంగా భావిస్తారో అట్లాగే అవసరా లు తీరాక మనిషిని కూడా అలాగే లెక్కిస్తుందని ఈ సమాజం తీరని పై మండిపడ్డారు.

**తీగలు లేనిది సెల్ ఫోన్,/నరాలు లేనిది /ఐతే /రెంటినీ /పరిమితంగా వాడాలండోయ్!/** తనను సృష్టించిన మనిషినే తన కబంధహస్తాలలో బంధీగా మార్చుకొని ఒంటరిని చేసి మిగిల్చే సెల్ఫోన్ గురించి చక్కగా చెప్పారు. నాలుకను,సెల్ఫోను ఎంత తక్కువగా వాడితే మనిషికి అంత విలువ ఉంటుందని హెచ్చరించారు. ఈ రెండింటిని అవసరానికి మించి వాడితే బంధాలు తెగిపోతాయని, జీవితం అస్తవ్యస్తం అవుతుందని తర్వాత ఎంత మధనపడినా అవి పూడ్చలేని ఖాళీలుగా మిగిలిపోతాయని చెబుతూ, మితకరమే ముద్దంటూ సూచన చేసారు.

**పాపం/ టెంకాయ!/ఎవరి భక్తినో రూపించటానికి /తాను /రెండు ముక్కవుతుంది./**టెంకాయ ను దేవుడికి భక్తితో నైవేద్యంగా కొడతారు, ఆయిల్ కోసం , చట్నీ కోసం కొడతారు ఇదే అంశాన్ని సాంబమూ ర్తి గారిలో కవి దృష్టి వేరేలా ఆలోచించింది. నేటి సమాజంలో ఎందరో జీవితాలు టెంకాయల్లా మరొకరి భక్తికి, అధికారానికి బలయ్యిపోతున్నారని ఈ మినీ లో ఆవేదనను వ్యక్తం చేసారు.

**బ్రతుకు అస్తవ్యస్తంగా ఉన్నా / పదిమందికి తీపిని పంచవచ్చు /జిలేబి లా** /పదిమందికి మంచిని పంచాలన్నా, సహాయం చేయాలన్నా మన ఆలోచనలో మార్పు రావాలి. జిలేబిలా జీవితం ఎంత అస్తవ్యస్తంగా ఉన్నా లేక మారినా సరైన ఆలోచన దృక్పథం ఉంటే అందరికీ మంచిని తీపిగా జిలేబీ లా పంచవచ్చునని చెబుతారు.

**పొట్ట నింపటానికి/ఓ లిమిట్ ఉంటుంది /కానీ /పెట్టె నిండటానికి / లిమిటెక్కడా?** /మనిషి ఆశాజీవి నుండి అత్యాశజీవిగా మారిపోతున్నాడు. నేడు ఉన్నదానికంటే ఎక్కువ సంపాదించాలని లేదా తానే అత్యంత ధనవంతుడు గా కనిపించాలని కొత్తదారులను సృష్టించుకుని ఒక నియమం లేకుండా సంపాదించడం గురించి ఓ ఛలోక్తి విసిరారు కవి.

**"తస్మాత్...జాగ్రత్త!** "మినీ కవితలలో బాల్యం ఎంత ఆహ్లాదకరమైనదో, ఆనందకరమైనదో చెబుతూ అటువంటి బాల్యాన్ని బలవంతంగా విద్య పేరుతో బంధీని చేస్తే వారు పెద్దయిన తర్వాత గాయపడ్డ బాల్యం మీకు ఓల్డేజ్ హోమ్ లకు దారి చూపిస్తారని హెచ్చరిస్తూనే బాల్యానికి స్వేచ్ఛనిస్తూ వారిని మార్గదర్శకత్వం చేయాలి అని చెబుతూ సమాజానికి మంచి సందేశంతో పాటు హెచ్చరిక జారీ చేశారు.

**"త్రికాలాలు"** అనే మినీలో ఓటును మూడు కాలాలతో పోల్చారు కవి. మేము ఓటు వేయటం భూతకాలమైతే, మీ నిరంకుశపాలన మా వర్తమానమైతే, మా తిరుగుబాటే మీకు భవిష్యత్ కాలం అవుతుందని ఓటు యొక్క గొప్పదనాన్ని చెబుతూ ప్రజాప్రతినిధులకు చక్కని పాలన అందించాలంటూ లేని యెడల తిరుగుబాటు తప్పదని హుకుం జారిచేసారు.

**నేర్చుకుందాం /ఎప్పటికీ విద్యార్థులమే / చుట్టూ గురువులే ! /** బడిలో నేర్చుకునే పాఠాలు కంటే చుట్టూ సమాజం నేర్పే పాఠాలకే విలువ ఎక్కువ. సమాజమే ఒక పాఠశాల మన చుట్టూ ఉన్నవారే గురువులు ఎవరికి వారు ఎప్పటికప్పుడు విద్యార్థుల కొత్త పాటలు నేర్చుకొని సరైన మార్గాలు ఎంచుకొని ముందుకు పోవాలని ఈ కవితలో చెప్పడం జరిగింది.

**నీ ఇంటికి నువ్వే /అతిథిగా మారిపోతున్నావు/సంపాదనా వేటలో పడి../**ప్రస్తుతం మనిషి కాలంతో పాటుగా డబ్బు వెనక పరిగెత్తుతూనే ఉన్నాడు.చివరికి ఒంటరిగా మారిపోతున్నాడు. అవసరాలకు సంపాదన ఆనందాన్ని ఇస్తుంది. కానీ డబ్బు సంపాదనే వ్యసనంగా మారితే నీ జీవితం చివరకు వేరొకరికి పాఠం అయిపోతుందన్నారు.అర్థం కాలే, హాయి, నీ ఊసులు అనేవి వలపు కవితలు. సజీవ జ్ఞాపకం, స్వయం కృతాస్త్రం, లేదు, ఆమె,
ఓ ప్రవాసాంధ్రుని తిరుగు ప్రయాణం,అనే కవితలు బాగున్నాయి. సాంబమూర్తి గారు అంశం ఏదైనా తన శైలిలో కవిత్వ పంటను పండించగల నేర్పరి. లోతైన అధ్యయంతో సంపుటిలో కొన్ని కవితలు కనిపిస్తాయి. ఈ సంపుటిలో మొత్తం 49 దీర్ఘ కవితలు, మరికొన్ని మినీ కవితలు ఉన్నాయి. కవి గారు దీర్ఘ కవితల కంటే మినీ కవితలు చాలా బాగా రాసారు. ఈయన మినీ కవిత్వం మీద దృష్టి పెడితే మంచి కవిత్వం రాయగలరని నా అభిప్రాయం. భవిష్యత్తులో ఇంకా మంచి కవిత్వం రాసి అలరిస్తారని ఆశిస్తూ,సాంబమూర్తి గారికి అభినందనలు తెలుపుతున్నాను.

**చింతా రాంబాబు , 9948178092**

# పుస్తకాల తోటలో..18

**డా:అమ్మిన@77298 83223**

చేయితిరిగిన ప్రౌఢ సాహితీవేత్తలు సైతం బాలసాహిత్యం వ్రాయడం శుభ పరిణామంగా భావించి అభినందిస్తాం, అందులో భాగంగానే ప్రముఖ తెలుగు కథా రచయిత్రి కన్నెగంటి అనసూయ గారు, బాలసాహిత్య ప్రవేశంతో తెలుగు బాలసాహిత్యం మరింత పరిణితి పొందింది అనవచ్చు, ఆ కృషిలో భాగంగానే ఆమె వెలువరించిన బాలల కథల్లో 15 కథలతో సంపుటిగా "పెద్దల మాట" పేరుతో మనకు అందించారు,

కమ్మని కథల సమాహారంగా ఉన్న ఈ బాలల కథల దండ "స్నేహమాధుర్యం" నుంచి "పెట్టుబడి" వరకు సమకూర్చబడింది.

అన్ని కథలు సరళత క్లుప్తత అనే ప్రామాణిక బాల సాహితి సూత్రాన్ని పాటిస్తూ సామరస్యంగా చదివిస్తాయి, చక్కని నీతి ఎంచక్కని సందేశం కలనేతగా సాగిన ఈ మంచి బాలల కథాసంపుటి ,అందం ఆకర్షణ రంగరించుకుని సాగింది, శివాజీ అందించిన కథా చిత్రాలు అదనపు ఆకర్షణగా నిలిచాయి,

ఆధునిక సమాజానికి అంది వచ్చిన సమాచార బూచి వల్ల పర్యావరణ సమతుల్యం చిన్నాభిన్నం కావడమే గాక, పిచ్చుకల వంటి పక్షి జాతి అంతరించిపోయే ప్రమాదం ఉందనే హెచ్చరికతో సాగిన ఎంచక్కని కథ "స్నేహమాధుర్యం" అమ్మ వంటి అరణ్యం వదిలి పట్టణం చేరి ప్రమాదంలో చిక్కిన పిచ్చుక బాధ తెలియాలి అంటే ఈ కథ ఆసాంతం చదవాల్సిందే మరి.!!



పెద్దలు అనుభవంతో చెప్పిన మాటలు పాటించకపోతే జరిగే ప్రమాదం నష్టం వివరించే "పెద్దల మాట" కథతో పాటు... పెద్దవారు మనకు అందించిన ఈ శరీరం, ఈ జీవితంకు, మన కృషి జోడించి అద్భుత ఫలితాలు సాధించాలి తప్ప తల్లిదండ్రులు మనకు ఎలాంటి ఆస్తులు సంపాదించి అందించలేదు అని వారిని నిందించటం తగదు అనే మంచి సందేశం పంచిన "మెలకువ" కథ కూడా నేటితరం బాల పాఠకులు విధిగా చదవాల్సి ఉంది. సోము సవ్యాంగుడై ఉండి కూడా పెద్దవారి సంపాదన మీద ఆధారపడి చివరికి అభాగ్యుడైన వైనమే గాక, ఇద్దరు దివ్యాంగుల స్వయంకృషి ద్వారా పొందిన పశ్చాత్తాపంతో ఎలా ఉన్న స్థితికి చేరాడో రచయిత్రి చక్కగా చెప్పారు ఈ కథలో.

ఏది నిజమైన భక్తి ఏది మొక్కుబడి భక్తి వివరిస్తూ నిజమైన భక్తి మార్గం వైపు భావి పౌరులను నడిపించడమే లక్ష్యంగా వ్రాయబడ్డ కథలు, నిత్యాన్నదానం, అసలైన భక్తి, భక్తి, ఈ మూడు కథల లక్ష్యం ఒకటే అయిన రచయిత్రి శిల్ప నైపుణ్యంతో కథలను విభిన్న మార్గాలగుండా నడిపించి ఆసక్తిదాయకంగా చదివింపజేశారు .

నేటితరం విద్యార్థులంతా విధిగా తెలుసుకోవలసిన అంశం, ముఖ్యంగా చదువుల సాధనకు ఉపకరించే దివ్యమైన సాధనం అయిన "ఏకాగ్రత" గురించి ఎంతో చక్కగా వ్రాశారు రచయిత్రి "ఏకాగ్రత" కథలో... అల్ప జ్ఞాని అయిన రామయ్య అనే కట్టెలు కొట్టుకుని బ్రతికే వ్యక్తి, అపర జ్ఞాన సంపన్నుడైన మునీశ్వరుడి కి "ఏకాగ్రత" విలువ తెలిపిన వైనం అద్భుతంగా ఉండి, మంచి ముగింపుతో కథకు ఉత్తమ కథ గుణాలు అన్వయించిన అనసూయ గారి కథాకథన రీతి అభినందనీయం,

పిల్లలు పెద్దవాళ్లు చెప్పింది కాదు చేసింది ఆచరిస్తారు, అనే గొప్ప గుణపాఠం చెప్పిన అత్యంత ఉత్తమ కథ "కల్తీ".

విద్యార్థులకు అత్యవసరమైన పురుగు సేవ నేపథ్యంలో వ్రాయబడ్డ "దురాలోచన" కథలో గోపి అనే విద్యార్థి ద్వారా "అరటితొక్క" గొప్పతనం ఆవిష్కరింపజేసిన రచయిత్రి ఆలోచన అందరికీ ఆచరణీయం.

అక్షరాల అన్నీ పరిణితి చెంది పరిపక్వత పొందిన కథాఫలాల బుట్ట, ఈ "పెద్దల మాట" పిల్లల కథా సంపుటి అనడం అక్షరాలా నిజం.

**పెద్దల మాట (పిల్లల కథా సంపుటి) పేజీలు: 60, వెల: 120/- రూ, ప్రతులకు: కన్నెగంటి అనసూయ, 92465 41249.**

# పాత్రికేయరంగం సుఖమయ జీవితం కాదు

మంత్రులో, ఉన్నతాధికారులో ఏదైనా గ్రామం వెళితే వారి వెంట ఒక పాత్రికేయ బృందం కూడా వుంటుంది. అది చూసి అక్కడి వారు నాయకులు పాత్రికేయులకు ఇస్తున్న గౌరవం అనుకుంటారు. తాము కూడా విలేఖరులమైతే మనకు కూడా అలాంటి గౌరవం దక్కుతుందని చాలామంది అనుకుంటారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పనిచేసిన ప్రముఖ సాహితీవేత్త డా॥ సి. నారాయణరెడ్డి అందుకు విరుద్ధంగా వ్యాఖ్యానించటం గమనించదగిన విషయం. "వార్త ప్రచురిస్తే ఓ మెచ్చుకోలూ, ఓ చిరునవ్వు తునకా విసిరేస్తారు. ప్రచురించక పోతే పచ్చిబూతులు, విచ్చుకత్తులు ఝుళిపిస్తారు' అనటం విశేషించదగ్గ విషయం. ఆయన ఇప్పుడు లేరు. ఆయన తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా గురుతర బాధ్యతలు నిర్వహిస్తున్న రోజుల్లో 1992లో ముద్రితమైన, అప్పటి కృష్ణాజిల్లా జాయింటు కలెక్టరుగా పనిచేసిన ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్య సలహాదారుగా బాధ్యతలు నిర్వహిస్తున్న నీరబ్ కుమార్ ప్రసాద్ ఆవిష్కరించిన "కత్తిమీద సాము - విలేఖరి వృత్తి" అనే చిన్న పుస్తకానికి అభినందన సందేశంలో సి.నా.రె. ఈ వ్యాఖ్యలు చేయటం గమనార్హం. "కత్తిమీద సాము - విలేఖరి వృత్తి" పుస్తక రచయిత గ్రామీణ విలేఖరి దాసరి ఆళ్వారస్వామి.

కాబట్టి అధికారి, నాయకత్వ యంత్రాంగం పాత్రికేయులను గౌరవించటం సమాజంలో గౌరవం పొందటానికి మాత్రమే! అని సి.నా.రె. గారి వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. 1978లో పాత్రికేయ వృత్తిలో ప్రవేశించిన ఆళ్వారస్వామి 1992 నాటికి పాత్రికేయ రంగంలోని అనభవాలను క్రోడీకరిస్తూ "కత్తిమీద సాము - విలేఖరి వృత్తి" అనే పుస్తకం రాశారు. పాత్రికేయరంగం గురించి పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ పాత్రికేయులు తుర్లపాటి కుటుంబరావు అదే పుస్తకానికి ముందుమాట రాస్తూ "గ్రామీణ విలేఖరులకు సౌకర్యాల కంటే అసౌకర్యాలే పెచ్చు. వారికి హక్కుల కంటే బాధ్యతలే పెచ్చు. జీతవేతనాల కంటే కష్టనష్టాలే పెచ్చు" అంటూ వివరించారు. ఇది కూడా 1992నాటి అభిప్రాయమే!



అప్పటికి 14 ఏళ్ళుగా గ్రామీణ విలేఖరిగా కొనసాగి తన అనుభవాల ఆధారంగా "కత్తిమీద సాము %-% విలేఖరి వృత్తి" పుస్తకాన్ని వెలువరించిన ఆళ్వారస్వామి నాలుగున్నర దశాబ్దాలుగా ఆ రంగంలో కొనసాగుతూ ఎదురవుతున్న కష్టాలను, నష్టాలను ఛేదించుకుంటూ సాధన కొనసాగించి ఇప్పుడు "పాత్రికేయ రంగంలో నా అనుభవాలు" అనే పుస్తకం వెలువరించారు. 14 ఏళ్ళ అనుభవంతో "కత్తి మీద సాము - విలేఖరి వృత్తి" అని వ్యాఖ్యానించే సాహసం చేసిన ఆళ్వారస్వామి ఇప్పుడు 40 ఏళ్ళ అనుభవంతో నేటి పాత్రికేయరంగంలో ఎంతో విలువైన సమాచారం అందిస్తూ ఈ పుస్తకం వెలువరించారు. జర్నలిజంపై వచ్చిన పుస్త కాలే చాలా తక్కువ. "జర్నలిజంపై వచ్చిన పుస్తకాలు చాలా తక్కువ. ఇక గ్రామీణ విలేఖరులను గురించి పుస్తకాలు వెలువడటానికి అవకాశమే తక్కువ" అంటూ గ్రామీణ విలేఖరిగా జీవితం ప్రారంభించిన తుర్లపాటి కుటుంబరావు 1992లోనే వ్యాఖ్యానిం చటం, ఆ జీవితం సుఖమయం కాదని కష్టాలకు, కడగండ్లకు నిలయమని స్పష్టం చేస్తుంది.

గ్రామీణ విలేఖరిగా ప్రవేశించి కష్టాలను లెక్కచేయకుండా, ఇతర రాష్ట్రాల్లో సైతం పర్యటించి, అక్కడి సమాచారం ఇక్కడి ప్రజానీకానికి ఆళ్వారస్వామి అందిం చటం విశేషించదగ్గ విషయం. ప్రతి గ్రంథాలయంలోనూ ఉంచ గిన పుస్తకం 'పాత్రికేయరంగంలో నా అనుభవాలు'. భావితరాలకు ఇది మార్గదర్శిగా ఉపయోగపడుతుంది.

**పుస్తకాలకోసం : దాసరి ఆళ్వారస్వామి, కుందేరు - 521 245 కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. పేజీలు: 360, వెల: రూ. 450/-**

# 2030 నాటికి 3.12 కోట్ల ఇళ్లు అవసరం: నైట్ ఫ్రాంక్ ఇండియా

రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇంకో ఐదేళ్లలో మరింతగా విస్తరించనుంది. ఇండియాలో 2030 నాటికి 3.12 కోట్ల అఫోర్డబుల్ ఇండ్లు (అందుబాటు ధరల్లో దొరికే ఇండ్లు) అవసరమని అంచనా. దీంతో రియల్ ఎస్టేట్ మార్కెట్ సైజ్ రూ.67 లక్షల కోట్లకు చేరుకుంటుందని సీఐఐ, నైట్ ఫ్రాంక్ జాయింట్ రిపోర్ట్ పేర్కొంది. సాధారణంగా ఢిల్లీ, ముంబైలో రూ.2 కోట్ల కంటే తక్కువ విలువుండే ఇండ్లు, ఇతర సిటీలలో రూ.కోటి కంటే తక్కువ ఉండే ఇండ్లు అఫోర్డబుల్ హౌసింగ్ కేటగిరీలోకి వస్తున్నాయి. ఇప్పటికే 1.01 కోట్ల అఫోర్డబుల్ ఇండ్ల అవసరం ఉందని అంచనా. డిమాండ్కు తగ్గ సప్లయ్ లేదని, రియల్ ఎస్టేట్ డెవలపర్లకు బోలెడు వ్యాపార అవకాశాలు ఉన్నాయనిన్యూఢిల్లీలో జరిగిన 'అఫోర్డబుల్ హౌసింగ్ ఇన్ ఇండియా' కాన్ఫ ఽన్సో నైట్ ఫ్రాంక్ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గులామ్ జియా అన్నారు. కేవలం రియల్ ఎస్టేట్ సెక్టార్ మాత్రమే కాదని, ఫైనాన్షియల్ సంస్థలకు బోలెడు వ్యాపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇండ్లు కొనడంలో 77 శాతం మంది లోన్లపై ఆధారపడుతున్నారని అనుకుంటే, అఫోర్డబుల్ హౌసింగ్ సెగ్మెంట్లో బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్లకు రూ.45 లక్షల కోట్ల విలువైన బిజినెస్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి' అని సీఐఐ%-%నైట్ ఫ్రాంక్ రిపోర్ట్ పేర్కొంది. ప్రస్తుతం ఉన్న హోమ్ లోన్ సైజుతో పోలిస్తే ఇది మూడు రెట్లు ఎక్కువని తెలిపింది. మిడ్ ఇన్కమ్ హౌసింగ్ సెగ్మెంట్ విస్తరించాలంటే సరియైన మార్కెటింగ్ స్ట్రాటజీ అవసరం. కార్యకలాపాలను పెంచాల్సిన అవసరం ఉందని హెచ్డీఎఫ్సీ క్యాపిటల్ ఎండీ విపుల్ రూంగ్తా అన్నారు. మిడిల్, లో ఇన్కమ్ కేటగిరీ ఇండ్లకు లోన్లు ఇవ్వడంపై ఫోకస్ పెట్టామని ఆయన తెలిపారు. హెచ్డీఎఫ్సీ క్యాపిటల్ 3 లక్షల ఇండ్లకు లోన్లు ఇచ్చిందని విపుల్ వివరించారు.

## ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్




హైదరాబాద్: అసాధారణమైన మరియు అసమానమైన యాజమాన్య అనుభవాన్ని అందించడంలో తన నిబద్ధతను కొనసాగిస్తూ, ఇసుజు మోటార్స్ ఇండియా దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్'ను ప్రకటించింది. ఇసుజు డి-మాక్స్ పికప్లు మరియు ఎస్ వి యూ ల శ్రేణి కోసం రూపొందించబడిన ఈ సేవా శిబిరం దేశవ్యాప్తంగా ఉన్న ఇసుజు వాహన యజమానులందరికీ అనేక రకాల ఉత్తేజకరమైన ప్రయోజ నాలు మరియు నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుంది.
'ఇసుజు కేర్' యొక్క చొరవ, మాన్సూన్ క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్లెట్లలో డిసెంబరు 9 - 14వ తేదీ మధ్య (రెండు రోజులు కలుపు కొని) నిర్వహించబడుతుంది. ఈ కాలంలో, కస్టమర్లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్లు & ప్రయోజనాలను కూడా పొందవచ్చు 'ఇసుజు కేర్' చొరవతో వింటర్ క్యాంప్ నిర్వహించబడుతుంది

## హెచ్‌డిఎఫ్‌సిలైఫ్ 'లైఫ్ ఫ్రీడమ్ ఇండెక్స్'




ముంబై : భారతదేశ ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన హెచ్డిఎఫ్సి లైఫ్ - లైఫ్ ఫ్రీడమ్ ఇండెక్స్ (ఎల్ఎఫ్ఐ) తాజా ఎడిషన్ను విడుదల చేసింది. ఎల్ఎఫ్ఐ అనేది 2011లో హెచ్డి ఎఫ్సి లైఫ్ ద్వారా స్థాపించబడిన ఒక అధ్యయనం. ఈ సూచిక భారతీయ వినియోగదారుల మధ్య 'ఆర్థిక స్వేచ్ఛ' స్థాయిని కొలుస్తుంది మరియు అన్ని వినియోగదారుల యొక్క ఎప్పటికప్పుడు అభి వృద్ధి చెందుతున్న ఆర్థిక అవసరాలపై లోతైన దృక్పథాలను అందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఇది కీలకమైన వయోజన జీవిత-దశలను కవర్ చేస్తుంది. ఇది మూడు విభాగాలుగా చేయబడింది: యంగ్ ఆస్పి రెంట్స్, ప్రౌడ్ పేరెంట్స్ మరియు విజ్డమ్ ఇన్వెస్టర్స్.
ఈ ఎడిషన్ (2024) అధ్యయనం 15 నగరాల్లో (4 జోన్ల మంచి ప్రాతినిధ్యం మరియు 1, 2, 3 (శ్రేణులు) 2076 మంది రెస్పాండెంట్స్ తో నీల్సెన్ ఐక్యూ ద్వారా నిర్వహించబడింది.లైఫ్ ఫ్రీడమ్ ఇండెక్స్ 70.8 వద్ద ఉందని తాజా 2024 అధ్యయనం వెల్లడించింది (2021తో పోలిస్తే 9 పాయింట్లు పెరిగింది). ఈవిధంగా సూచిక పైకి కదలడం కరోనా మహమ్మారి తర్వాత వినియోగదారు సెంటి మెంట్లో బౌన్స్-బ్యాక్ను, వినియోగదారుల ఆర్థిక దృక్పథంలో విశ్వాసం పరంగా మొత్తం మెరుగుదలని సూచిస్తుంది.
ఈ అధ్యయనాన్ని ఆవిష్కరించిన సందర్భంగా హెచ్డిఎఫ్సి లైఫ్ - గ్రూప్ హెడ్ స్ట్రాటజీ %ఽ% చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ విశాల్ సుబర్వాల్ మాట్లాడుతూ, "భారతీయ వినియోగదారులలో మొత్తం ఆర్థిక సంసిద్ధతకు సూచి కగా పనిచేయడానికి మేం లైఫ్ ఫ్రీడమ్ ఇండెక్స్ (ఎల్ఎఫ్ఐ)ని సృష్టించాం. మేం సంవత్సరాలుగా ఈ ఇండెక్స్ అభివృద్ధి చెందడం చూశాం. ప్రతి కొత్త అధ్యయనంతో, ఆర్థిక సంసిద్ధత, మెరుగుదల పరంగా వినియోగ దారుల విశ్వాసం స్థాయిలను మేం ఎక్కువగా కనుగొన్నాం. ఇది అభివృద్ధి, ఆర్థిక భద్రతపై దృష్టి సారించి భవిష్యత్తు పట్ల సానుకూల విధానాన్ని సూచిస్తుంది.

### ఐప్రు ఎడ్జ్‌ని ఉపయోగించే ఏజెంట్లకు

## అదే రోజు 98.1% కమీషన్



ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ , దాని సలహాదారుల కోసం ప్రత్యేకం గా అందించే మొబైల్ యాప్, ఐప్రు 2025 అర్ధ ఆర్థిక వత్సరంలో వారి ఉత్పాదకతలో 37% పెరుగుదలకు దారితీసింది, ఫలితంగా వారికి అధిక ఆదాయమూ వచ్చింది. ముఖ్యంగా, ఐప్రు ఎడ్జ్ని ఉపయోగించే 98.1% ఏజెంట్లకు అదే రోజు కమీషన్లు చెల్లించబడ్డాయి.
ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొప్రైటరీ ఛానల్, చీఫ్ ఆఫ్ సేల్స్ రాజీవ్ అరోరా మాట్లాడుతూ, "మా మొబైల్ యాప్, ఐప్రు ఎడ్జ్ మా ఏజెంట్లు తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేలా చేసింది. 2025 ఆర్థిక అర్ధవత్సరంలో మేము చూసిన వారి ఉత్పాదకతలో 37% పెరుగుదల నుండి ఇది స్పష్టమ వుతుంది. అంతేకాకుండా, మొబైల్ యాప్ను ఉపయోగిస్తున్న 98.1% మంది సలహాదారులకు అదే రోజు కమీషన్లు చెల్లించబడ్డాయి. ఈ కార్యక్రమాలు దేశంలోనే అత్యంత సలహాదారు-స్నేహపూర్వక జీవిత బీమా సంస్థగా మార డానికి మాకు సహాయపడింది. మేము 2025 ఆర్థక ఏడాది అర్ధ సంవ త్స రంలా లో సేవింగ్స్ బిజినెస్ సెగ్మెంట్ కోసం దాదాపు 50% పాలసీలను ఒకే రోజున జారీ చేసేలా సాంకేతిక పరిష్కారాలను కూడా మేము అమలు చేసాము.ఐప్రు ఎడ్జ్ అడ్మినిస్ట్రేటివ్ కార్యకలాపాలకు బదులుగా కొత్త వ్యాపార అభివృద్ధిపై దృష్టి పెట్టడానికి సలహాదారులను అనుమతిస్తుంది. యాప్ ను ఉపయోగించడం ద్వారాసలహాదారులు కొత్త వ్యాపారానికి సులభంగా లాగిన్ చేయవచ్చు. మేము మా సలహాదారులకు కొత్త వ్యాపార అవకాశాలు, డిమాండ్ ఉత్పత్తిని కూడా అందిస్తాము. ఇది సలహాదారులు తమ వినియోగదారులకు సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు కల్పిస్తుంది.మా ఏజెంట్లు తమ వ్యాపారాన్ని లాభదాయకంగా పెంచుకోవడానికి మొబైల్ యాప్ ఒక పరిష్కారం. ముఖ్యముగా, ఇది వారి వ్యాపారం మరియు ఆదాయాల యొక్క వివరణాత్మక వీక్షణను వారికి అందిస్తుంది" అని అన్నారు.

# అమేజాన్ పే గిఫ్ట్‌కార్డ్స్‌తో గిఫ్టింగ్ సంస్కృతి దశాబ్ద సంబరం




హైదరాబాద్: అమేజాన్ విధానంలో బహుమతులను అందచేసే సౌకర్యం మరియు విలక్షణలతో కస్టమర్లను ఆనందపరిచే దశాబ్దపు సంబరాలలో భాగంగా, భారతదేశపు కస్టమర్లకు బిలియన్ కు పైగా గిఫ్ట్ కార్డ్స్ ను విజయవంతంగా అందచేసానని అమేజాన్ పే ప్రకటించింది. ఇది విస్తృతమైన భారతదేశపు గిఫ్ట్ కార్డ్ మార్కెట్ లో ఈ కార్డ్స్ కు పెరుగుతున్న ఆదరణను చూపించింది. క్విక్ సిల్వర్ బ్రాండ్ పేరు కింద పైన్ ల్యాబ్స్ ద్వారా మరియు అమేజాన్ పే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (అమేజాన్ పే)తో బ్రాండ్ తో జారీ చేయబడిన ఇవి 2014 ఆర్థిక సంవత్సరంలో విడుదలైన నాటి నుండి, అమేజాన్ పే గిఫ్ట్ కార్డ్స్ కస్టమర్లకు స్థిరంగా విలువను అందచేసాయి, ఇయర్-ఆన్-ఇయర్ లో రెండంకెల వృద్ధిని చూపించాయి.
అమేజాన్ పే ఇప్పుడు అమేజాన్ షాపింగ్ వోచర్స్, అమేజాన్ ఫ్రెష్ వోచర్స్, అమేజాన్ ప్రైమ్ వోచర్స్, మరియు కొత్త అమేజాన్ గోల్డ్ వోచర్స్ సహా విస్తృత శ్రేణి గిఫ్ట్ కార్డ్ ఆప్షన్స్ ను అందిస్తోంది. తమ బహుమతుల ఎంపికలలో మరింత సరళతో తమ కస్టమర్లకు కేటాయించడానికి ఇవి రూపొందించబడ్డాయి. ఈ ఆఫరింగ్స్ విస్తృత శ్రేణి ప్రాధాన్యతలను అందిస్తాయి, ప్రతి ఒక్కరి కోసం ఏదైనా అందచేయడాన్ని నిర్థారిస్తాయి.
400 మిలియన్ కి పైగా విస్తరించిన గేమర్స్ తో (ఆధారం: ఇన్వెస్ట్ ఇండియా), భారతదేశంలో వేగంగా పెరుగుతున్న గేమింగ్ వర్గం యొక్క అవసరాలు తీర్చడానికి, అమేజాన్ పే యాపిల్ యాప్ స్టోర్, వలోరంట్, యూనిపిన్, స్టీమ్ మరియు ప్లే స్టేషన్ వంటి ప్రసిద్ధి చెందిన ప్లాట్ ఫాంస్ కోసం గేమింగ్ గిఫ్ట్ కార్డ్స్ ను పరిచయం చేసింది. ఈ కొత్త గిఫ్ట్ కార్డ్స్ వేగంగా ప్రసిద్ధి చెందాయి, అమేజాన్ పే యొక్క ఇప్పటికే ఉన్న గిఫ్ట్ కార్డ్ లతో పోల్చినప్పుడు నెలవారీ సేల్స్ లో 10% పెంపుదలను ప్రోత్సహిస్తున్నాయి.
నేహా గుప్తా మహాత్మ, డైరెక్టర్ %-% స్టోర్డ్ వేల్యూ %ఽ% గిఫ్టింగ్, అమేజాన్ పే, వార్షికోత్సవం గురించి ఇలా అన్నారు, "అమేజాన్ పే గిఫ్ట్ కార్డ్స్ ను గత దశాబ్దంగా ఒక నమ్మకమైన మరియు ప్రాధాన్యత గల ఎంపికగా చేసినందుకు మా కస్టమర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. బిలియన్ కు పైగా గిఫ్ట్ కార్డ్స్ ను అందచేయడంతో, లక్షలాది కస్టమర్లు సరళమైన మరియు అర్థవంతమైన విధానంలో బహుమతి యొక్క ఆనందాన్ని భాగస్వామం చేసుకున్నారు. 2024 అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సమయంలో గిఫ్ట్ కార్డ్ కొనుగోళ్లల్లో 40% పెంపుదల మా కస్టమర్లు చూపించిన ప్రేమ మరియు వారికి పెరుగుతున్న నమ్మకాన్ని ప్రతిబింబించింది. మనం ఈ విజయాన్ని సంబరం చేస్తుండగా, మా కస్టమర్ల యొక్క అవసరాలు మరియు ప్రాధాన్యతలను నిజంగా నెరవేర్చే బహుమతి పరిష్కారాలను నిరంతరంగా మెరుగుపరిచి మరియు కేటాయించడం పైన మేము దృష్టి కేంద్రీకరించాము.'

# హైదరాబాద్‌లో దిగజారుతున్న వాయు నాణ్యత



హైదరాబాద్ : గ్రీన్పీస్ ఇండియా తాజా నివేదిక, "ఉత్తర భారతం మాత్రమే కాదు: దేశంలోని ప్రధాన నగరాల్లోనూ ఎన్ఓ2 కాలుష్యం, ఆరోగ్య ముప్పు" అనే నివేదిక ప్రకారం, హైదరాబాద్ నగరంలో కూడా నైట్రోజన్ డయాక్సైడ్ (ఎన్ఓ2) కాలుష్యం ప్రమాదకర స్థాయిలో పెరుగుతోంది. నైట్రోజన్ డయాక్సైడ్ అనేది కంటికి కనపడని విషపూరిత వాయువు. ట్రాఫిక్, ఇంధనాలు మండించడం వల్ల ఇది వస్తుంది. పట్టణప్రాంతాల్లో ఇది సాధారణం. వాహనాల నుంచి, శిలాజ ఇంధనాలు మండించడం వల్ల ఎన్ఓ2 ప్రధానంగా వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గాలిలో ఎన్ఓ2 వార్షిక సగటు సాంద్రత క్యూబిక్ మీటరుకు పది మైక్రోగ్రాములు మించరాదని సిఫార్సు చేస్తుంది, అయితే ఎన్ఏఏక్యూఎస్ మాత్రం 40 మైక్రోగ్రాములు ఉండొచ్చని చెబుతోంది. హైదరాబాద్లో 2023 సంవత్సర వార్షిక సగటు ఎన్ఓ 2 సాంద్రత 14 సీఏఏక్యూఎం (కామన్ యాంబియెంట్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్ల)లో 9 చోట్ల డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలను అధిగమించింది. ఎన్ఓ2 సాంద్రత అత్యధికంగా ఉన్న స్టేషన్.. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్. కాస్త తక్కువగా ఉండే భారత జాతీయ ప్రమాణాలను సైతం ఇది అధిగమించింది. 2023లో హైదరాబాద్ లోని అన్ని సీఏఏక్యూఎం మానిటర్ల వార్షిక సగటు ఎన్ఓఈ సాంద్రతలు. రోడ్డు పక్కన వర్గీకరించిన మానిటరింగ్ స్టేషన్లు ముదురు నీలం రంగులో చూపించారు. ఉబ్బసం, వాయుమార్గ మంట, శ్వాసకోశ చికాకు, ఇప్పటికే ఉన్న శ్వాసకోశ వ్యాధులు తీవ్రతరం కావడం లాంటి ప్రతికూల ఆరోగ్య ప్రభావాలకు ఎన్ఓ2 కారణం అవుతుందని శాస్త్రీయ ఆధారాలు చెబుతున్నాయి. ఇది ఊపిరితిత్తుల పనితీరును దెబ్బతీస్తుంది, ఎలర్జీలను తీవ్రతరం చేస్తుంది. ప్రసరణ వ్యాధులు, ఇస్కెమిక్ గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులతో మరణానికి అవకాశం పెరుగుతుంది. 2015 లో హైదరాబాద్లో 2,430 పీడియాట్రిక్ ఆస్తమా కేసులు రావడానికి ఎన్ఓ 2 కాలుష్యం కారణమని తేలింది. ఎన్ఓ2 వల్ల కలిగే ప్రమాదాలను ఇది సూచిస్తుంది. "వాయుకాలుష్యం భారతదేశంలో పెరుగుతున్న ప్రజారోగ్య ముప్పు, దీనికి సాహసోపేతమైన, సృజనాత్మక పరిష్కారాలు అవసరం. ప్రజారవాణా కోసం చౌకైన 'క్లీన్ ఎయిర్ కన్సెషన్' అటువంటి పరిష్కారాలలో ఒకటి. సామూహిక రవాణాను మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, ఈ విధానం ప్రజలుతమకార్లను విడిచిపెట్టేలా ప్రోత్సహిస్తుంది. రద్దీని, హానికరమైన ఉద్గారాలను తగ్గిస్తుంది. ఇలాంటి చర్యలు వాయునాణ్యత, ప్రజారోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి. మరింత ఆరోగ్యకరమైన నగరాలను సృష్టించగలవు" అని గ్రీన్ పీస్ ఇండియా మొబిలిటీ క్యాంపెయినర్ ఆకిజ్ ఫరూక్ అన్నారు.భారతీయ నగరాల్లో వాయునాణ్యత తీవ్రమైన ప్రజారోగ్య సమస్య. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, ముంబై, కోల్కతా, పూణే లాంటి నగరాల్లో సంక్షోభాన్ని పరిష్కరించడానికి, గ్రీన్పీస్ ఇండియా ప్రాంతాలవారీగా నిర్దిష్ట విధానాన్ని సిఫార్సు చేస్తుంది. ఎన్ఏఏక్యూఎస్ను అప్ డేట్ చేయడంతో పాటు, వాయు కాలుష్య సంబంధిత పరిస్థితులను నిర్ధారించడానికి ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలి. పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, బయట పని చేసే కార్మికులు, అప్పటికే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు... ఇవంటి బలహీన సమూహాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమగ్ర ఆరోగ్య సలహా వ్యవస్థ, ప్రజలకు అవగాహన, అధిక కాలుష్య సమయంలో సకాలంలో హెచ్చరికలు అవసరం. అన్నారు.మహిళలకు ఉచిత ప్రయాణాల్లాంటి ప్రజా రవాణాను పెంచడం ద్వారా స్థానిక ప్రభుత్వాలు వాహన ఉద్గారాలను తగ్గించే ప్రయత్నం చేయాలి. పురోగతిని అంచనా వేయడానికి, సమర్థవంతమైన జోక్యాలకు మార్గనిర్దేశం చేయడానికి తక్కువ ఖర్చుతో కూడిన సెన్సార్లు, ఇప్పటికే ఉన్న వ్యవస్థలు, ఉపగ్రహ డేటాను ఏకీకృతం చేసే 'హైబ్రిడ్' ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ నెట్వర్క్ లలో పెట్టుబడులు పెరగాలి అన్నారు.

# ఈ వారం ఐపీఓలదే హవా




డిసెంబర్ రెండో వారంలోనూ ఐపీఓ ల సందడి కొనసాగనుంది. మెయిన్బోర్డ్, ఎస్ఎంఈ విభాగంలో కలిపి మొత్తం 11 ఐపీఓలు సబ్స్క్రిప్షన్కు రానున్నాయి. రూ.18,500 కోట్లు సమీకరించనున్నాయి. దీంతో ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో ఇప్పటివరకు వచ్చిన ఐపీఓలు మార్కెట్ నుంచి రూ.1.64 లక్షల కోట్లకు పైగా నిధుల్ని సమీకరించాయి. రానున్న ఏడాదిలోనూ ఐపీఓల హవా కొనసాగనుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**విశాల్ మెగామార్ట్ :** గురుగ్రామ్ ప్రధాన వేదికగా దేశవ్యాప్తంగా సూపర్మార్ట్లను నిర్వహిస్తున్న విశాల్ మెగామార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూ డిసెంబర్ 11న ప్రారంభమై 13న ముగియనుంది. మార్కెట్ నుంచి రూ.8 వేల కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.74-78గా కంపెనీ నిర్ణయించింది. 190 షేర్లు లాట్గా నిర్ణయించారు. ఒక్కో లాట్కు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.14,820 వెచ్చించాల్సి ఉం టుంది. ఈ ఐపీఓ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా జరగనుంది.

**సాయి లైఫ్ సైన్సెస్ :** సాయి లైఫ్సైన్సెస్ తొలి పబ్లిక్ ఆఫర్ సైతం డిసెంబర్ 11న ప్రారంభమై 13న ముగియనుంది. ఐపీఓ ద్వారా రూ.3,043 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ధరలశ్రేణినిరూ. 522 -రూ.549గా నిర్ణయించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.950 కోట్ల విలువైన షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 3.8 కోట్ల షేర్లను విక్రయిం చనున్నారు.

**మొ బి క్విక్ ఐపీఓ :** గురుగ్రామ్కు చెందిన ఫిన్టెక్ సంస్థ మొబిక్విక్ (వన్ మొబిక్విక్ సిస్టమ్స్) ఐపీఓ డిసెంబర్ 11న ప్రారంభం కానుంది. 13న ముగియనుంది. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.265-279 గా నిర్ణయించారు. పూర్తి తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూ జరగనుంది. ఐపీఓ ద్వారా రూ. 572 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ఈ నిధుల ను ఫైనాన్షియల్, పేమెంట్ సర్వీసెస్ వృద్ధికి, మెషి న్ లెర్నింగ్, ఏఐ అందిపుచ్చుకోవడంతో పాటు టెక్నాలజీ మెరుగుకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది.

**ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి లో అనూహ్య వృద్ధి ఇన్వెంటరస్ న్యాలెడ్జ్ సొల్యూషన్స్ :** హెల్త్కేర్ టెక్నాలజీ కంపెనీ అయిన ఇన్వెంటరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్ (రూ.2,498 కోట్లు) ఐపీఓ సబ్స్క్రిప్షన్ డిసెంబర్ 12న మొదలై 16న ముగియనుంది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ ద్వారా జరగనుంది. ధరల శ్రేణి వివరాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది.

**ఇంటర్నేషనల్ జెమోలాజికల్ ఇన్స్టిట్యూట్:** పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.4,225 కోట్లు సమీకరించనుంది. ఐపీఓ సబ్స్క్రిప్షన్ డిసెంబర్ 13న మొదలై 17న ముగుస్తుంది. ధరల శ్రేణి ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఐపీఓలో భాగంగా రూ.1,475 కోట్ల తాజా షేర్లు, ప్రమోటర్లకు చెందిన రూ. 2,750 కోట్ల విలువైన షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ద్వారా జారీ చేయనున్నారు.

**ధనలక్ష్మి క్రాప్ సైన్స్:** ఎస్ఎంఈ విభాగంలో వస్తోన్న ధనలక్ష్మి క్రాప్ సైన్స్ ఐపీఓ ధరల శ్రేణి రూ.52 - రూ.55గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా గరిష్ఠంగా రూ.23.8 కోట్లను సమీకరిం చనుంది. డిసెంబర్ 9న సబ్స్క్రిప్షన్ మొదలై 11న ముగియనుంది.
వీటితో పాటు జంగిల్ క్యాంప్స్, టాస్ ది కాయిన్, పర్పుల్ యూనిల్ సేల్స్, సుప్రీమ్ పెసిలిటీ మేనేజ్మెంట్, యష్ హైవోల్టేజ్ ఐపీలోలు డిసెంబర్ రెండో వారంలోనే రానున్నాయి. మెయిన్ బోర్డ్కు చెందిన ప్రాపర్టీ షేర్ ఇన్వెస్ట్మెంట్ ట్రస్ట్ SM REI% డిసెంబర్ 9న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి. మరో రెండు కంపెనీ షేర్లు దలాల్ స్ట్రీట్లో ఎంట్రీ ఇవ్వనున్నాయి.

# అన్‌అకాడమీని విక్రయించడం లేదు




అన్అకాడమీ సంస్థను విక్రయిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు గౌరవ్ ముంజన్ తోసిపుచ్చారు. అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్కు దీనిని 800 మిలియన్ డాలర్ల(రూ.6.7 వేల కోట్లు)కు విక్రయిస్తున్నట్లు వార్తలొచ్చాయి. వాస్తవానికి అన్అకాడమీ అత్యధిక విలువ 3.4 బిలియన్ డాలర్ల (రూ.28 వేల కోట్లకు పైగా) కంటే ఇది చాలా తక్కువ. ఈ రూమర్లపై గౌరవ్ ఎక్స్లో స్పందిస్తూ.. "నేను గతంలో చెప్పాను.. మళ్లీ చెబుతున్నాను. ఆఫ్లైన్ బిజినెస్లో ఈ ఏడాది అన్అకాడమీ సంస్థ అత్యున్నత స్థాయి వృద్ధిని సాధించింది. మొత్తంగా యూనిట్ ఎకనామిక్స్లో ఇది దూసుకుపోతోంది. సుదీర్ఘకాలం పాటు పనిచేసేలా మేము దీనిని నిర్మించాము. ఎలాంటి అమ్మకాలు చేయడంలేదు.. పుకార్లను నమ్మవద్దు" అని పేర్కొన్నారు.
ఇక యూనిట్ స్థాయిలో సంస్థ వ్యయాలు కూడా 50శాతం తగ్గినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సంస్థ చేతిలో 170 మిలియన్ డాలర్ల నగదు ఉందని ఎటువంటి అప్పులు లేవని వెల్లడించారు. ఈ ఏడాది ఆదాయాలు 988.4 కోట్లుగా ఉంది. ఇదే సమయంలో నికర నష్టాలను 1,678 కోట్ల నుంచి రూ.631 కోట్లకు కుదించుకొంది.
అన్అకాడమీ సంస్థ దాదాపు మూడేళ్ల నుంచి ఉద్యోగులను తొలగిస్తోంది. సాఫ్ట్బ్యాంకు పెట్టుబడులున్న ఈ ఎడ్టెక్ సంస్థ జూన్లో కూడా 250 మందిని కంపెనీ నుంచి తీసేసింది. వ్యాపార సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునే ప్రయత్నంతోపాటు, వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 2023 మార్చిలోనూ కొందరిని తీసేసింది. కంపెనీ ఆన్లైన్ వ్యాపార వృద్ధి క్షీణించిన కారణంగా మొత్తం ఉద్యోగుల్లో 10 శాతం నుంచి 12 శాతం మందికి ఉద్వాసన పలికింది. ఆ తర్వాత నష్టాలను తగ్గించుకోవడంతో పాటు నిధుల్ని సమకూర్చుకునేందుకు సిద్ధమైంది.

## ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంక్ అంబాసిడర్‌గా అమితాబ్




ముంబై :దేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన లెజండరీ నటుడు అమితాబ్ బచ్చన్ యొక్క మొట్టమొదటి-ఏఐ శక్తితో కూడిన హోలోగ్రాఫిక్ డిజిటల్ అవతార్ను ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ ఆవిష్కరించింది. తద్వారా, కస్టమర్ ఎంగేజ్మెంట్ మరియు డిజిటల్ ఆవిష్కరణలో నూతన ప్రమాణాలను నెలకొల్పింది. హోలోగ్రాఫిక్ ఎక్స్టెండెడ్ రియాలిటీ ) పరికరం, స్పర్శ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది, వినియోగదారులు డిజిటల్ అవతార్తో నేరుగా ఇంటరాక్ట్ అయ్యేలా అనుమతిస్తుంది. ప్రస్తుతం, వినియోగదారులు శ్రీ బచ్చన్ యొక్క డిజిటల్ అవతార్తో నిమగ్నమై, జీరో ఫీ బ్యాంకింగ్, నెలవారీ వడ్డీ క్రెడిట్లు, మొబైల్ బ్యాంకింగ్ మరియు వినూత్నమైన కరెంట్ ఖాతా బ్రావో తో సహా బ్యాంక్ ఉత్పత్తులు మరియు సేవలపై సమాచారాన్ని పొందవచ్చు. తదుపరి దశలలో బ్యాంక్ అదనపు ఉత్పత్తి సమర్పణలను ఏకీకృతం చేస్తుంది.
ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్లో బిజినెస్ ఎక్సలెన్స్ & కార్పొరేట్ స్ట్రాటజీ హెడ్, శ్రీపాద్ షెండే విడుదల సందర్భంగా మాట్లాడుతూ, "ఈ ఏఐ -ఆధారిత హోలోగ్రాఫిక్ ఆవిష్కరణకు జీవం పోసిన బ్యాంకింగ్పరిశ్రమలో మొదటి వ్యక్తిగా మేము గర్విస్తున్నాము. దీనితో, మాకస్టమర్లు మా ఎంపిక చేసిన బ్రాంచ్లలో మాతో ఇంటరాక్ట్ అవ్వడానికి మేము పూర్తిగా కొత్త మార్గాన్ని సృష్టించాము, బ్యాంకింగ్ను సరళంగా, వేగంగా మరియు మరింత ఆకర్షణీయంగా ఇది చేస్తుంది. ఈ మార్గదర్శక భావనను నేపథ్యీకరణ చేయటం నుండి జీవం పోయడం వరకు ఏబి కార్ప్ లిమిటెడ్ సీఈఓ& డైరెక్టర్-వింగ్ కమాండర్ రమేష్ పులపాకతో ఇది అద్భుతమైన ప్రయాణంగా నిలిచింది. ఈ అపూర్వ ప్రయాణంలో మొదటిసారిగా అమితాబ్ బచ్చన్తో ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ భాగస్వామి అయినందుకు నేను సంతోషిస్తున్నాను " అని అన్నారు.
అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ , "ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ యొక్క ఈ ప్రత్యేకమైన కార్యక్రమం లీనమయ్యే మరియు అర్థవంతమైన కస్టమర్ అనుభవాలను సృష్టించడంలో ఆవిష్కరణ యొక్క అవకాశాలను ప్రదర్శిస్తుంది. సాంకేతికత ఎలా అభివృద్ధి చెందుతుంది మరియు మనం వ్యక్తులతో కనెక్ట్ అయ్యే విధానాన్ని పునర్నిర్వచించడాన్ని చూడటం చాలా సంతోషంగా ఉంది. బ్యాంకింగ్లో ఈ విప్లవాత్మక మరియు సంచలనాత్మక ప్రయాణంలో భాగమైన నా డిజిటల్ అవతార్ పట్ల నేను సంతోషిస్తున్నాను" అని అన్నారు.

## టాటా మోటార్స్ విశ్వసనీయ ట్రక్కులు



భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారుగా టాటా మోటార్స్ రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పాటునందించ డంలో హెవీ-డ్యూటీ టిప్పర్లు, ట్రక్కులు, ట్రాక్టర్ల సమగ్ర శ్రేణితో విభిన్న మొబిలిటీ అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. టాటా మోటార్స్ తన ఫ్లాగ్షిప్ ప్రైమా ప్లాట్ఫామ్లో విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తుంది - అధిక ఉత్పాదకత, ప్రీమియం, ఎర్గోనామిక్ క్యాబిన్లకోసం నిర్మించబడింది.ఎక్కువ గంటలు కూడా అలసట లేకుండా డ్రైవింగ్ చేసేలా ఉత్తమ ఫీచర్లను అంది స్తుంది.
ఇది సాటిలేని డ్రైవర్ సౌకర్యాన్ని అందించే ప్రీమియమ్ టఫ్ డిజైన్ తాత్వికతను కలిగి ఉంటుంది. అదే సమయంలో కఠినమైన భూభాగాల గుండా వెళ్లేందుకు పటిష్టంగా రూపొందించబడింది. సిగ్నా శ్రేణి వాహనాలు మన్నిక, తక్కువ మొత్తం యాజమాన్యం కోసం నిర్మించబడ్డాయి. టాటా మోటార్స్ విస్తృతమైన పరిశోధన, కస్టమర్ అవసరాలపై లోతైన అవగాహన, విభిన్న కస్టమర్ అవస రా లకు తగిన పరిష్కారాలను అందించడానికి కంపెనీకి వీలు కల్పిస్తుంది.
రోడ్వర్క్స్, లాజిస్టిక్స్, సిమెంట్ వంటి రంగాలకు అనువైనవిగా ఉండే టాటా సిగ్నా 4830.టి, సిగ్నా 4830.టికె, సిగ్నా 4225.టి, సిగ్నా 5530.ఎస్, ప్రైమా 3530.టికె, ప్రైమా 2830.కె, ప్రైమా 2830. టికె వంటి మోడల్స్ సాటిలేని ఉత్పాదన విశ్వస నీయత, అధిక ఇంధన సామర్థ్యం కలిగిఉంటాయి. ఈ వాహనాలు కస్టమర్లకు పని చేసే సమయ వ్యవధిని పెంచడానికి, కార్యాచరణ ఖర్చులను తగ్గించడానికి, ప్రాజెక్ట్ గడువులను చేరుకోవడానికి ట్రాక్లో ఉండటానికి సహాయపడతాయి. డిమాండ్ ఉండే పరి స్థితుల్లో అధిక ఉత్పాదకతను నిర్ధారిస్తాయి.
టాటా మోటార్స్ ట్రక్స్ వైస్ ప్రెసిడెంట్ %ఽ% బిజినెస్ హెడ్ రాజేష్ కౌల్ మాట్లాడుతూ, " ఆంధ్ర ప్రదేశ్ వేగవంతమైన మౌలిక సదుపా యాల వృద్ధి సిమెంట్, నిర్మాణం, మైనింగ్తో సహా కీలక పరిశ్రమల విస్తరిస్తున్న అవసరాలకు సహాయం చేయడానికి బలమైన, సమర్థవంతమైన కార్గో పరిష్కారాలను కోరుతోంది. ఈ ప్రాంతం ప్రతిష్టాత్మకతకు మద్దతుగా నిర్మించబడిన తన విస్తృత శ్రేణి ఇంధన సమర్థవంతమైన, విశ్వసనీయ, సురక్షితమైన వాణిజ్య వాహనాలతో ఈ డిమాండ్ను తీర్చడానికి టాటా మోటార్స్ సిద్ధంగా ఉంది. మా ఉత్పత్తులు మా కస్టమర్-కేంద్రిత విధానం, వినూత్న పరిష్కారాలతో రాష్ట్ర పురోగతికి సహాయపడటంలో సమగ్ర పాత్రను పో షిస్తూ, అవసరమైన వస్తువులను సజావుగా తరలించడానికి అవసరమైన పనితీరు, దృఢత్వాన్ని అందజేస్తాయి" అని అన్నారు.

## సర్వేశ్వర్ ఫుడ్స్‌కు బాస్మతి బియ్యం ఆర్డర్

### అమెరికా ఐ.సిఫోల్ ఎల్ఎల్సీ నుంచి

### 5350 మెట్రిక్ టన్నులు సొంతం




'హైదరాబాద్ 8 డిసెంబర్ 2024:' సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ (బిఎస్ఈ: 543688, ఎన్ఎస్ఈ: సర్వేశ్వర్), భారతదేశం యొక్క ప్రముఖ బాస్మతి బియ్యం సరఫరాదారులలో ఒకటైన సంస్థ, ఐ.సిఫోల్ ఎల్ఎల్సీ నుండి .84 మిలియన్ అమెరికన్ డాలర్ల (సుమారు రూ. 498 మిలియన్) విలువైన 5,350 మెట్రిక్ టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతి ఆర్డర్ను సొంతం చేసుకుంది.
ఈ విజయంపై సర్వేశ్వర్ ఫుడ్స్ ప్రతినిధి మాట్లాడుతూ, "ఐ.సిఫోల్ ఎల్ఎల్సీతో ఈ ప్రధాన ఆర్డర్ను పొందడం గర్వకారణం. మా నాణ్యతా ప్రమాణాలు, సమయానుసారమైన సరఫరా, విశ్వసనీయత ఐ.సిఫోల్ సంస్థకు మమ్మల్ని మెచ్చుకోగలిగేలా చేశాయి. మేము మా పర్యవేక్షణను మరింత విస్తరించి, నైంబార్క్ బ్రాండ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి చేస్తాము" అన్నారు.

# ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలున్నాయి

## ఎన్సీపీ నేత శరద్ పవార్ వ్యాఖ్యలు

ముంబయి: మహారాష్ట్ర లో మహాయుతి ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ(ఎంవీఏ) సభ్యులు ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ వ్యాఖ్యానించారు. షోలాపూర్ జిల్లాలోని మర్కద్వాడి గ్రామంలో యాంటి–ఈవీఎం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "ఇటీవల మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలున్నాయి. ఈవీఎంలపై ప్రజల్లో విశ్వాసం లేదు. అయినా.. ఓటు వేశారు. అమెరికా, ఇంగ్లాండ్తో సహా ప్రపంచమంతా బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహిస్తోంది. భారత్లో మాత్రమే ఈవీఎంలు ఎందుకు? ఇక్కడి ప్రజలు బ్యాలెట్లతోనే ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటున్నారు" అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై స్థానిక ప్రజల్లో ఎలాంటి ఫిర్యాదులున్నా తనకు అందజేయాలని వాటిని ఎన్నికల కమిషన్కు, రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపిస్తానని శరద్ పవార్ (%హ్షుుతీఓ౧ుఖుఖుతీ%) తెలిపారు.

మరోవైపు.. ఎన్నికల్లో ఈవీఎంలను దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ.. ఎంవీఏ ఎమ్మెల్యేలు శనివారం ప్రమాణ స్వీకారం చేసేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం వారు ప్రమాణస్వీకారం చేశారు.



# దేశవ్యాప్తంగా సీబీఐ దాడులు..

● భారీ మొత్తంలో నగదు స్వాధీనం ● ఒడిస్సా, పశ్చిమ బెంగాల్లో దాడులు ● పలువురు కంపెనీల అధినేతలు, కాంట్రాక్టర్లే లక్ష్యం ● స్వాధీనం చేసుకున్న డబ్బుకు లెక్కలు తేల్చేందుకు దర్యాప్తు చెస్తామన్న అధికారులు

న్యూఢిల్లీ: సీబీఐ న్యూఢిల్లీ బృందం దేశంలోని అనేక ప్రాంతాలలో దాడులు చేసింది. ఇందులో భాగంగా.. భువనేశ్వర్ లోని రామమందిరం సమీపంలో ఉన్న బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ లిమిటెడ్పై సీబీఐ న్యూఢిల్లీ బృందం ఈరోజు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేసింది. ఒడిశాలోని 5 ప్రాంతాలతో సహా భారత దేశంలోని 11 ప్రదేశాలలో ఏకకాలంలో దాడులు జరిగాయి. భువనేశ్వర్, కటక్, ఛత్రపూర్ లో దాడులు జరగగా.. ఒడిశా అండ్ పశ్చిమ బెంగాల్ బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ అధినేత చంచల్ ముఖర్జీ, సీనియర్ అధికారి సంతోష్ మోహ రానా, కాంట్రాక్టర్ దేవదత్ మహాపాత్ర ముగ్గురు వ్యక్తులను అధికారులు అరెస్టు చేశారు. శనివారం అర్ధరాత్రి జరిగిన ఆపరేషన్లో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) భువనేశ్వర్లోని నాయపల్లి ప్రాంతంలో ఒక ఎస్యువిని ఆపి, భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకుంది. ఢిల్లీకి చెందిన సిబిఐ బృందం జరిపిన దాడిలో ప్రభుత్వంతో సంబంధం ఉన్న కంపెనీకి సంబంధించిన మనీలాండరింగ్ ఆరోపణలపై ప్రశ్నలు తలెత్తాయి. ఈ కేసుకు సంబంధించి నలుగురిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. భారతదేశంలోని కోల్కతాలో ఉన్న భారత ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజ్ (సిపిఎస్ఇ) కోల్కతాకు చెందిన బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ అధికారులను ప్రభావితం చేయడానికి ఒక ప్రైవేట్ సంస్థ ప్రయత్నిస్తున్నట్లు ఏజెన్సీ అనుమానిస్తోంది.

స్వాధీనం చేసుకున్న డబ్బుకు లెక్కలు తేల్చేందుకు దర్యాప్తు జరుగుతోందని సీబీఐ వర్గాలు తెలిపాయి. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్న



ప్రాజెక్టుల్లో ప్రభుత్వ అధికారులను ప్రభావితం చేసేందుకు ఈ నగదు తరలిస్తున్నట్లు సీబీఐ అనుమానిస్తోంది. టేబుల్ కింద ఆర్థిక లావాదేవీల్లో ప్రభుత్వ అధికారుల ప్రమేయం గురించి ఏజెన్సీకి సమాచారం అందిందని వర్గాలు వెల్లడించాయి. ఈ సమాచారం మేరకు సిబిఐ పలు రాష్ట్రాలలో మొత్తం 11 చోట్ల దాడులు నిర్వహించింది.



# అసద్ పని అయిపోయింది..

● అతడిపై రష్యా, ఇరాన్కు ఆసక్తిలేదు ● అతడి పై రష్యా, ఇరాన్కు ఆసక్తిలేదు
● ఉక్రెయిన్ యుద్ధమే దానికి కారణం ● అసద్ ను కాపాడేందుకు రష్యా కు లేదు ఆసక్తి

వాషింగ్టన్: పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో సిరియా అధ్యక్షుడు బషర్ అల్–అసద్ను రష్యా, ఇరాన్ కాపాడలేదని అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆయన తాజాగా సిరియాలో ప్రభుత్వ పతనంపై సోషల్ మీడియా ట్రూత్లో స్పందించారు.

"అసద్ వెళ్లిపోయారు. ఆయన దేశం నుంచి పారిపోయారు. ఇన్నాళ్లు రక్షించిన పుతిన్ నేతృత్వంలోని రష్యా కూడా ఆయనపై ఏమాత్రం ఆసక్తి చూపలేదు. సిరియా యుద్ధానికి ప్రాధాన్యం ఇచ్చేందుకు మాస్కోకు ఎలాంటి కారణం కనిపించలేదు. ఉక్రెయిన్తో యుద్ధం అసలు జరగాల్సింది కాదు.. ఇప్పుడు ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. దీనిలో దాదాపు 6,00,000 మంది సైనికులు గాయపడటమో.. మరణించడమో జరగడమే అసద్ను పట్టించుకోకపోడానికి కారణం. రష్యా, ఇరాన్ బలహీనంగా ఉన్నాయి. యుద్ధం, చెత్త ఆర్థిక స్థితి, ఇజ్రాయెల్ వరుస విజయాలు దీనికి కారణం.

మరోవైపు జెలెన్స్కీ కూడా ఈ పిచ్చి పని ఆపేందుకు వెంటనే ఓ ఒప్పందం చేసుకోవాలి. ఇప్పటికే 4,00,000 మంది ఉక్రెయిన్ సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించి.. చర్చలు మొదలుపెట్టాలి. చాలా మంది జీవితాలు వృథా అయ్యాయి.. చాలా కుటుంబాలు నాశనమయ్యాయి. ఇదే కొనసాగితే.. పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. నాకు పుతిన్ సంగతి బాగా తెలుసు. తగిన చర్యలు చేపట్టాల్సిన సమయం ఆసన్నమైంది. చైనా సాయం చేయొచ్చు. ప్రపంచం ఎదురు చూస్తోంది" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు.

**బైడెన్ 'క్షమాభిక్ష' జాబితాలో మరికొందరు!**

తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ . అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ , ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ లతో త్రైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రష్యా– ఉక్రెయిన్ యుద్ధాన్ని న్యాయమైన మార్గంలో ముగించాలని తామంతా కోరుకుంటున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మూడు దేశాల మధ్య సంబంధాలు, సహకారంపై చర్చించినట్లు వెల్లడించారు. ఉక్రెయిన్లో యుద్ధాన్ని త్వరగా ముగించాలని తాము కోరుకుంటున్నట్లు ట్రంప్, మేక్రాన్ పేర్కొన్నారు. తాను అధికారంలోకి వస్తే రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని.. మూడో ప్రపంచ యుద్ధం రాకుండా చర్యలు తీసుకుంటానని ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే.

# విమాన ప్రమాదంలో సిరియా అధ్యక్షుడి మృతి..?

● బషర్ అల్ అసద్ ప్రమాణిస్తున్న విమానం కూల్చివేత.. ● సిరియాను చేజిక్కించుకున్న తిరుగుబాటుదారులు..
● పారిపోయే క్రమంలో అధ్యక్షుడి విమానం అదృశ్యం.

న్యూఢిల్లీ: సిరియాలో గత 15 ఏళ్లుగా కొనసాగుతున్న అంతర్యుద్ధానికి తెరపడింది. ఇస్లామిక్ గ్రూప్ హయతర్ తహ్రీర్ అల్–షామ్ నేతృత్వంలోని రెబల్స్ రాజధాని డమాస్కస్ని స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే కీలక నగరాలైన అలెప్పో, హోమ్ వంటి నగరాలను, పట్టణాలను కైవసం చేసుకున్నారు. ఇదిలా ఉంటే, రెబల్స్ ధాటికి తట్టుకోలేక రష్యన్, సిరియన్ బలగాలు పారిపోతున్నాయి. దీంతో 24 ఏళ్ల బషర్ అల్ అసద్ పాలనకు తెరపడింది. బషర్ భార్య, పిల్లల్ని ఇప్పటికే రష్యాకు వెళ్లినట్లు సమాచారం. అయితే, ఆయన కూడా దేశం నుంచి పారిపోయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

ఇదిలా ఉంటే, మరో విషయం వెలుగులోకి వచ్చింది. బషర్ అల్ అసద్ ప్రయాణిస్తున్న విమానం కూలిపోయిన మరణించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయన తప్పించుకునేందుకు ఉపయోగించిన విమానం డమాస్కస్ నుంచి వెళ్లే సమయంలో కూలిపోయి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆన్లైన్ ట్రాకర్ నుండి ఓపెన్ సోర్స్ డేటా ప్రకారం.. తిరుగుబాటుదారులు రాజధాని డమాస్కస్పై పట్టు సాధించిన తర్వాత ఎయిర్పోర్టు నుంచి సిరియన్ ఎయిర్ విమానం బయలుదేరినట్లు చూపించింది. ఇల్యుషిన్ 2-76టీ విమానం మొదట్లో సిరియా తీర ప్రాంతంలోకి వెళ్లింది.

అయితే, అకాస్మత్తుగా మార్గాన్ని మార్చుకుంది. హోమ్స్ నగరం సమీపంలోని రాడార్ నుంచి అదృశ్యమయ్యే ముందు కొన్ని నిమిషాల పాటు వ్యతిరేక దిశలో పయణించింది. ఫ్లైట్ మిస్సయ్యే ముందు 3,650 మీటర్ల నుండి 1,070 మీటర్లకు పడిపోయింది. తిరుగుబాటుదారుల ఆధీనంలో ఉన్న హోమ్స్ నగరం నుంచి వెళ్తున్న సమయంలో విమానాన్ని లక్ష్యంగా దాడి చేసినట్లు అనుమానిస్తున్నారు. అయితే, దీనిపై స్పష్టమైన ఆధారాలు లేనప్పటికీ, విమాన మార్గంలో ఆకస్మిక మార్పు, సిగ్నల్ కోల్పోవడం, కూల్చివేయడం లేదా మెకానిక్ ఫెయిల్యూర్కి గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలకు దారి తీసింది.



విమానంలో పాత ట్రాన్స్పాండర్లు, జీపీఎస్ జామింగ్ కూడా డేటాలో వ్యత్యాసాన్ని చూపించే అవకాశం ఉందనే తెలుస్తోంది. విమానంలో ఉన్న వారి గుర్తింపు ధ్రువీకరించనప్పటికీ, అసద్ మరణించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని సిరయన్ వర్గాలు వెల్లడించాయి. బహుశా ట్రాన్స్పాండర్లను స్విచ్ఛాప్ చేసే అవకాశాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈజిప్టు జర్నలిస్ట్ ఖలీద్ మహమూద్ ప్రకారం.. విమానాన్ని కూల్చేసి ఉండొచ్చని ఎక్స్లో ట్వీట్ చేశారు



# శంభు సరిహద్దు ఉద్రిక్తం

● రైతులు ఢిల్లీ వెళ్ళేందుకు పోలీసుల అభ్యంతరం ● రైతులు, భద్రతా దళాల మధ్య పరిస్థితి ఆందోళకరం
● రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగం ● మాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కయ్యిందని ఆరోపణలు
● నేషనల్ హైవే 44 వద్ద హర్యానా, పంజాబ్ పోలీసులు అదనపు బలగాలను మోహరింపు

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ వైపు . 101 మంది రైతుల బృందం శంభు సరిహద్దు నుంచి బయలుదేరినప్పుడు, వారు భద్రతా దళాలను ఎదుర్కొన్నారు. ఆ క్రమంలో రైతులు, భద్రతా దళాల మధ్య పరిస్థితి ఆందోళకరంగా మారింది. రైతుల గుర్తింపు కార్డులు చూపించాలని హర్యానా పోలీసులు కోరారు. 101 మంది రైతులు ఢిల్లీ వెళ్ళేందుకు అభ్యంతరం లేదు. కానీ ఢిల్లీ వెళ్లే రైతులు కాకుండా ఎక్కువమంది వెళ్తున్నారని పేర్కొన్నారు. ఆ క్రమంలో అనేక మంది ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. దీంతో శంభు సరిహద్దు వద్ద పరిస్థితి చాలా ఉద్రిక్తంగా మారిపోయింది.

**డిమాండ్లు ఇవే**

హర్యానా భద్రతా సిబ్బంది టియర్ గ్యాస్ షెల్స్ కారణంగా 16 మంది రైతులు గాయపడ్డారని రైతు నేతలు పేర్కొన్నారు. వారిలో ఒకరు వినికిడి శక్తి కోల్పోయారని అన్నారు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత, రైతు రుణమాఫీ, రైతులకు, రైతు కులీలకు పెన్షన్లు, విద్యుత్ చార్జీల పెంపు నిలుపుదల వంటి డిమాండ్లను రైతులు కోరుతున్నారు. దీంతోపాటు భూసేకరణ చట్టంలో మార్పులు, 2021 లఖిమ్ పూర్ ఖేరి ఘటనలో మృతి చెందిన రైతులకు పరిహారం ఇవ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో తమ సమస్యల పరిష్కారానికి చర్చలు ప్రారంభించాలని రైతు నేతలు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు.

**కేంద్రం స్పందించదా..**

పంజాబ్ భగవంత్ మాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కయ్యిందని ఈ సందర్భంగా రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ అన్నారు. ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్ రావాలని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. మరోవైపు కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టిన నిరసన 300వ రోజుకు చేరింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఇంకా చర్చలకు సిద్ధంగా లేదని పంధేర్ వెల్లడించారు. ం పోలీసులు లాఠీ చార్జ్ చేయడంతో దేశ రాజధాని వైపు తమ పాదయాత్రను రైతులు వాయిదా వేశారు. శనివారం కూడా రైతులు తమ డిమాండ్లకు మద్దతుగా శంభు సరిహద్దులో నిలబడి తమ ఆందోళనను కొనసాగించారు.. రైతుల నిరసన నేపథ్యంలో శంభు సరిహద్దు, నేషనల్ హైవే 44 వద్ద హర్యానా, పంజాబ్ పోలీసులు అదనపు బలగాలను మోహరించారు.

**ఇనుప బారిగేట్ల ఏర్పాటు**

దీంతోపాటు అంబాల జిల్లాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 విధించారు. 101 మంది రైతుల బృందం ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఢిల్లీ వైపు పాదయాత్రను ప్రారంభించింది. శంభు సరిహద్దు వద్ద రైతులను అడ్డుకునేందుకు కాంక్రీట్ దిమ్మలు, ఇనుప బారిగేట్లను ఇప్పటికే ఏర్పాటు చేయించారు. ఢిల్లీ వైపు నిరసనకు అనుమతి లేకపోవడంతో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం మొదలై, క్రమంగా టియర్ గ్యాస్ ప్రయోగించే స్థాయికి చేరుకుంది. ఈ పరిస్థితి క్రమంగా పెరుగుతోంది.

**ఇంటర్నెట్ బంద్**

నిరసనకారులు ఢిల్లీ వైపు వెళ్లకుండా సరిహద్దులో బారికేడింగ్ పటిష్టంగా ఏర్పాటు చేశారు. దీంతో పాటు రోడ్లపై ఇనుప మేకులను కూడా ఏర్పాటు చేశారు. చర్చల కోసం ఎదురుచూస్తున్నామని, ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందలేదని, అందుకే పాదయాత్ర చేసేందుకు సిద్ధమైనట్లు రైతు నాయకుడు సర్వన్సింగ్ పంధేర్ శనివారం అన్నారు. ఇదిలా ఉండగా అంబాలా జిల్లాలోని 11 గ్రామాల్లో బల్క్ ఎస్ఎంఎస్ సర్వీస్తో పాటు మొబైల్ ఇంటర్నెట్ను నిలిపివేయాలని హర్యానా ప్రభుత్వం ఆదేశించింది. ఈ సస్పెన్షన్ డిసెంబర్ 9 వరకు అమల్లో ఉంటుంది.

**సరిహద్దు వద్ద**

యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా డిసెంబర్ 8న 101 మంది రైతులతో శాంతియుతంగా పాదయాత్రను పునఃప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు రైతు నేతలు తెలిపారు. రైతులు శుక్రవారం ఢిల్లీ వైపు తమ పాదయాత్రను ప్రారంభించారు. కానీ హర్యానా అంబాలా జిల్లాలోని శంభు సరిహద్దు వద్ద భద్రతా దళాల నుంచి టియర్ గ్యాస్ ప్రతిఘటనను ఎదుర్కొన్నారు. అక్కడ BNSS సెక్షన్ 163 విధించారు.

# ఉక్రెయిన్కు మరోసారి అమెరికా సాయం

● ఇప్పటికే బిలియన్ డాలర్ల సాయం చేస్తామన్న బైడెన్ ● పదవీకాలం ముగిసేలోపు వీలైనంత సాయం అందించడమే లక్ష్యం ● ఈ క్రమంలోనే తాజా ప్యాకేజీ ప్రకటన వెలువడిందన్న రాజకీయ విశ్లేషకులు
● డ్రోన్లు, హిమార్స్ రాకెట్ వ్యవస్థల్లో వాడే మందుగుండు సామగ్రి అందించే ఆస్కారం



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసే రోజు దగ్గరపడే కొద్దీ.. బైడెన్ సర్కారు ఉక్రెయిన్కు సాయాన్ని వేగవంతం చేస్తోంది. తాజాగా ఉక్రెయిన్కు దీర్ఘకాలంలో దాదాపు బిలియన్ డాలర్లు (రూ. 8.4వేల కోట్లు) సాయం చేస్తామని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ప్రకటించారు. ఇప్పటికే దేశ కాంగ్రెస్ ఆమెదముద్ర వేసిన ప్యాకేజీల మొత్తాన్ని ట్రంప్ కార్యవర్గం అధికారం చేపట్టకముందే.. కీవ్కు అందజేసేందుకు తొందరపడుతోంది. "త్వరలోనే ఈ బాధ్యత కొత్త ప్రభుత్వం చేతికి వెళుతుంది. వారే ఈ యుద్ధం ఏ మార్గంలో వెళ్లాలో నిర్ణయిస్తారు. మేము కొన్నేళ్లుగా వేసిన బలమైన పునాదిపై వారూ ముందుకెళతారని ఆశిస్తున్నాను" అని లాయిడ్ ఆస్టిన్ పేర్కొన్నారు.

ఈ తాజా ప్యాకేజీల్లో డ్రోన్లు, హిమార్స్ రాకెట్ వ్యవస్థల్లో వాడే మందుగుండు సామగ్రి వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధం ఉన్న దశను బట్టి వీటి అవసరం చాలా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్ సెక్యూరిటీ అసిస్టెన్స్ ఇనీషియేటివ్ కార్యక్రమం కింద వీటిని అందిస్తున్నారు.

**బైడెన్ 'క్షమాభిక్ష' జాబితాలో మరికొందరు!**

భవిష్యత్తులో యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఆయుధ సామగ్రి అందజేస్తున్నామని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 725 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ఇటీవలే ప్రకటించారు. తాజాగా దానికి అదనంగా 988 మిలియన్ డాలర్ల సామగ్రిని ఇస్తామని బైడెన్ కార్యవర్గం ఉక్రెయిన్కు హామీ ఇచ్చింది. అమెరికా నుంచి కీవ్కు 2022 నుంచి ఇప్పటి వరకు 62 బిలియన్ డాలర్లు ఆయుధాలు, ఇతర సాయం అందించారు. ఇటీవల కాలంలో ఉక్రెయిన్పై రష్యా దాడులను గణనీయంగా పెంచంది. దీనికి తోడు ఉ.కొరియా దళాలు కూడా వచ్చి పోరాడటం మొదలు పెట్టాయి. అమెరికా మిత్ర దేశమైన డెన్మార్క్ ఇప్పటికే ఉక్రెయిన్కు రెండో విడత సాయం కింద ఎఫ్–16 యుద్ధ విమానాలను ఇటీవలే అందించింది. వీటి సాయంతో తాము రష్యా క్షిపణులను కూలుస్తున్నట్లు జెలెన్స్కీ కూడా ధ్రువీకరించారు. రెండేళ్ల నుంచి జరుగుతున్న భీకర యుద్ధంలో నాటో కూటమి ఉక్రెయిన్కు అండగా నిలిచింది. ఇటీవల రష్యా భూభాగంలో దాడులకు వీలుగా దీర్ఘశ్రేణి ఆయుధాల వినియోగానికి కూడా అమెరికా నుంచి కీవ్కు అనుమతులు లభించాయి.

## పోలీస్ బేస్ క్యాంపుపై
# నక్సలైట్లు మరోసారి దాడి

గత మూడు రోజుల్లో ఇది రెండోసారి
ఛత్తీస్గఢ్లో బీజాపూర్ జిల్లాలో ఘటన



బీజాపూర్: ఛత్తీస్గఢ్లో బీజాపూర్ జిల్లాలోని పోలీస్ బేస్ క్యాంపుపై నక్సలైట్లు మరోసారి దాడి చేశారు. గత మూడు రోజుల్లో నక్సలైట్లు పోలీసులపై దాడి చేయడం ఇది రెండోసారి. పోలీసు శిబిరంలో కాల్పులు జరిగినట్లు బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు. పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడపల్లి పోలీస్ క్యాంపుపై నక్సలైట్లు దాడి చేశారు.. పోలీసులు, నక్సలైట్ల మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు జవాన్లకు స్వల్ప గాయాలయ్యాయి. బేస్ క్యాంపులో సైనికులకు ప్రథమ చికిత్స చేస్తున్నారు. ఈ దాడుల వెనుక కేంద్ర కమిటీ అగ్రనేత హిడ్మా హస్తం ఉందని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. గత రెండ్రోజుల ముందు ఛత్తీస్ గఢ్–తెలంగాణ బార్డర్?లోని జీడిపల్లి భద్రతా దళాల బేస్ క్యాంప్?పై మావోయిస్టుల మెరుపు దాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు మావోయిస్టులకు ధీటుగా కౌంటర్ ఇచ్చారు. 2024 డిసెంబర్ 5వ తేదీ అర్ధరాత్రి నుంచి భద్రతా దళాలకు, మావోయిస్టులకు భీకరంగా ఎదురు కాల్పులు జరిగాయి. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా రెండు రోజుల క్రితం బీజాపూర్ జిల్లాలోని పమేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడిపల్లిలో భద్రతా దళాలు బేస్ క్యాంప్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# మహిళను చంపిన మావోయిస్టులు

ఇన్ఫార్మర్ గా పనిచేస్తోందన్న అనుమానాలతో హత్య



బీజాపూర్: పోలీసు ఇన్ఫార్మర్ అనే నెపంతో మావోయిస్టులు ఓ మహిళను చంపిన ఘటన ఛత్తీస్గఢ్లో చోటుచేసుకుంది. తెలంగాణ పోలీసులకు ఇన్ఫార్మర్గా పని చేస్తున్నారనే అనుమానంతో బీజాపుర్కు చెందిన లాడెడ్ గ్రామస్థురాలు యాలం సుక్రా (40) అనే మహిళను, ఆమె భర్తను శనివారం అర్ధరాత్రి మావోయిస్టులు కిడ్నాప్ చేశారని పోలీసులు తెలిపారు. అనంతరం వారిని సమీపంలోని కొండ ప్రాంతానికి తీసుకువెళ్లి.. మహిళను గొంతు కోసి, హత్య చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం మహిళ భర్తపైనా కర్రలతో దాడి చేశారన్నారు.

మృతురాలు 2017 నుంచి తెలంగాణ పోలీసులకు ఇన్ఫార్మర్గా వ్యవహరిస్తున్నారని.. అందుకే హత్య చేసినట్లు మావోయిస్టులు ఘటనాస్థలిలో వదిలిన లేఖను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. బీజాపుర్లోని బస్తర్ డివిజన్లో ఈ ఏడాది మావోయిస్టుల దాడిలో 60మందికి పైగా మృతి చెందారు. నాలుగు రోజుల వ్యవధిలో నలుగురిని హత్య చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. మావోయిస్టుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

ఇటీవల బీజాపుర్లోని బాసగూడ ప్రాంతంలో అంగన్వాడీ కార్యకర్తను, ఇద్దరు మాజీ సర్పంచ్లను పోలీసు ఇన్ఫార్మర్లుగా ఆరోపిస్తూ మావోయిస్టులు హత్య చేసిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారుజామున ఛత్తీస్గఢ్లోని పోలీసు బేస్ క్యాంప్పైనా మావోయిస్టులు రాకెట్ లాంచర్లతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఓ జవానుకు గాయాలయ్యాయి.

# డ్రగ్స్ బానిసలు గా నటిస్తూ..భారత్లోకి చొరబడుతూ!



న్యూఢిల్లీ : భారత్ జైళ్లలో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాదులతో సంప్రదింపులు జరపడం, వారికి కీలక సమాచారాన్ని చేరవేసేందుకు పాకిస్థాన్ గూఢచార సంస్థ ( కొత్త కుయుక్తులు పన్నుతున్నట్లు తెలుస్తోంది. డ్రగ్స్ మత్తులో లేదా మానసిక స్థితి సరిగా లేని వ్యక్తుల్లా నటిస్తూ భారత్లోకి చొరబడుతున్నట్లు సమాచారం. గడిచిన ఐదారు నెలల్లోనే దాదాపు పది మంది పాకిస్థానీయులు పీవోకే నుంచి భారత్లోని ప్రవేశించినట్లు అధికారులు గుర్తించారు. వారు జమ్మూ, పంజాబ్, రాజస్థాన్లలోని జైళ్లలో ఉన్నట్లు చెప్పారు. భారత్లోకి చొరబడిన పాకిస్థాన్ జాతీయులను ఐఎస్ఐ ఏజెంట్లుగా భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి. ఇక్కడి జైళ్లలో ఉన్న పాక్ ఖైదీలకు కీలక సమాచారం చేరవేయడమే లక్ష్యంగా వీరు పని చేస్తున్నట్లు సమాచారం. భద్రతా దళాలు అడిగే ప్రశ్నలకు దీటుగా సమాధానమిచ్చి బయటపడే పద్ధతులపైనా వీరు శిక్షణ పొందినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు చెబుతున్నారు. వీరి అనుమానాస్పద తీరు, తప్పించుకునే ధోరణి గమనిస్తే చొరబాటుదారుల వెనక భారీ కుట్రకోణం ఉన్నట్లు అర్థమవుతోందన్నారు. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఉపయోగిస్తే వారి కుయుక్తులు బయటపడుతాయన్న భయంతోనే ఐఎస్ఐ కొత్త దారులను అనుసరిస్తోందని చెప్పారు.

**మహిళలు.. మైనర్లూ..**

ఈ చొరబాట్ల వ్యూహంలో మహిళలు, మైనర్లను కూడా పాక్ ఐఎస్ఐ ఉపయోగించుకుంటున్నట్లు సమాచారం. డ్రగ్స్ స్మగ్లింగ్కు కూడా వీరిని వాడుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పంజాబ్లో పట్టుబడిన ఓ మైనర్ బాలుడిని పాకిస్థాన్కు చెందిన వాడిగా గుర్తించారు. ఉద్దేశపూర్వకంగానే అతడు దేశం దాటినట్లు సమాచారం. రాజస్థాన్లో ఈమధ్య భద్రతా దళాలకు చిక్కిన ఓ పాకిస్థాన్ జాతీయుడు మతిస్థిమితం లేనట్లు కనిపించాడు. తమదైన శైలిలో ప్రశ్నించగా పాక్లోని ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లు తనను ఏజెంట్గా పెట్టుకున్న విషయాన్ని బయటపెట్టాడు. భారత్లోకి మాదకద్రవ్యాలను తీసుకెళ్లడమే కాకుండా సరిహద్దు బలగాలకు సంబంధించి కీలక సమాచారం సేకరించేందుకు తనను వాడుకుంటున్నట్లు తేలింది. మరో కేసులో లాహోర్కు చెందిన ఓ యువకుడు బైక్పై వచ్చి సరిహద్దును దాటేందుకు ప్రయత్నించి.. బీఎస్ఎఫ్ సిబ్బంది చేతిలో ఉద్దేశపూర్వకంగానే అరెస్టు అయ్యేందుకు వేచి చూసినట్లు సమాచారం. విచారణ అనంతరం అతడిని జైలుకు తరలించిన అధికారులు.. అతడి కదలికలను చూస్తుంటే ఐఎస్ఐ కొరియర్గానే అనుమానం కలుగుతోందన్నారు. తదుపరి విచారణ కోసం కస్టడీని పొడిగించాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు.

భారత్లో అనేక మార్గాల ద్వారా కోవర్టు ఆపరేషన్ల కోసం పాకిస్థాన్ ప్రయత్నాలు చేస్తోంది. 1990, 2000ల దశకాల్లో ఇరు దేశాల మధ్య నడిచే సంఝౌతా ఎక్స్ప్రెస్ను ఆధారంగా చేసుకొని ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడేది. సవారీ ఆపరేటర్ల పేరుతో డ్రగ్స్ అక్రమ రవాణా, జమ్మూ, పంజాబ్లలో ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సమకూర్చడంలో ఈ సవారీ ఆపరేటర్లు కీలక పాత్ర పోషించినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే, అధికారుల చర్యలతోపాటు అనేక మందిని అరెస్టు చేయడం ద్వారా ఈ తరహా కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయి. అయినప్పటికీ కొత్త మార్గాలు అన్వేషిస్తున్న పాకిస్థాన్ గూఢచారులు కొత్త వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఐర్లాండ్ను వణికిస్తోన్న
# డార్రాగ్ తుఫాను

● రవాణా సౌకర్యాలన్నీ బంద్ ● కరెంట్ లేకుండా ఇబ్బంది పడుతున్న జనాలు
● కూలిన వందలాది చెట్లు, రవాణా బంద్



ఉత్తర ఐర్లాండ్ :డర్రాగ్ తుఫాను ఐర్లాండ్ను తాకింది. ఈ తుఫాను కారణంగా ఉత్తర ఐర్లాండ్లో గంటకు 70 మైళ్ల వేగం తో బలమైన గాలులు వీచడం ప్రారంభించాయి. ఆ ప్రాంతంలో వేలాది మంది ప్రజలు విద్యుత్తును కోల్పోయారు. అలాగే తుపాను కారణంగా రోడ్లపై చెట్లు కూలిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బస్సుల నుంచి విమానాల వరకు సర్వీసులు రద్దయ్యాయి. డర్రాగ్ తుఫాను తరువాత ఉత్తర ఐర్లాండ్లో 48 వేల మందికి పైగా ప్రజలు విద్యుత్తు లేకుండా జీవించవలసి వచ్చింది. గంటకు 70 మైళ్ల వేగంతో వీచే గాలుల వల్లే ఈ సమస్య తలెత్తిందని ఎన్ఐఈ నెట్వర్క్స్ (నార్తర్న్ ఐర్లాండ్ ఎలక్ట్రిసిటీ నెట్వర్క్స్) హెచ్చరిం చింది. తుఫాను కారణంగా కోల్పోయిన విద్యుత్ను పునరుద్ధ రించడానికి చాలా రోజులు పట్టవచ్చని కూడా చెబుతున్నారు. NIE నెట్వర్క్స్ అంచనా ప్రకారం ప్రభావితమైన వ్యక్తులందరికీ విద్యుత్ను పునరుద్ధరించడానికి చాలా రోజులు పట్టవచ్చు.

**విమాన, బస్సు, రైలు సర్వీసులు రద్దు**

ఉత్తర ఐర్లాండ్లో, తుఫాను కారణంగా ప్రజలు విద్యుత్తులోనే కాకుండా ట్రాఫిక్లో కూడా సమస్యలను ఎదుర్కొంటున్నారు. తుపాను కారణంగా రైళ్ల నుంచి బస్సులు, విమానాలు రద్దయ్యాయి. అంతేకాకుండా శనివారం కూడా బస్సు ప్రమాదం వెలుగులోకి వచ్చింది. ఒక ప్రకటనలో రోడ్ల పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నందున ఖచ్చితంగా అవసరమైతే మాత్రమే ప్రయాణించాలని స్టోర్మాంట్ విభాగం ప్రజలను కోరింది. బస్సు, రైలు సర్వీసులతో పాటు కొన్ని విమానాలను కూడా రద్దు చేసినట్లు తెలిపారు. అలాగే స్ట్రాంగ్ఫోర్డ్ బోట్ సర్వీసును తదుపరి నోటీసు వచ్చేవరకు నిలిపివేశారు.

**వెలుగులోకి 900కు పైగా ఘటనలు**

రవాణా సేవ ట్రాన్స్లింక్ అటువంటి కష్ట సమయాల్లో సాధ్యమై న ప్రతి ప్రయత్నం చేస్తోంది. తుఫాను కారణంగా రాత్రికి రాత్రే 900కు పైగా సంఘటనలు జరిగినట్లు మౌలిక సదుపా యాల శాఖ ఉద్యోగులకు సమాచారం అందింది. శిథిలాలు పడిపోవడం, పనులు చేస్తున్న చెట్లు కూలిన ఘటనలు చోటు చేసుకున్నాయి. ఒక ప్రధాన విద్యుత్ కేంద్రం తుఫాను కారణం గా చిమ్నీకి నష్టం జరిగిందని నివేదించింది. విద్యుత్ ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేశారు. తుఫాను కారణంగా ఉత్తర ఐర్లాండ్లోని కొన్ని ప్రధాన ఈవెంట్లు కూడా రద్దు చేయబడా యి. మూడు ఐరిష్ లీగ్ ఫుట్బాల్ మ్యాచ్లు రద్దు చేయబడ్డాయి.



# చిల్లపల్లి గ్రామానికి అరుదైన గుర్తింపు

● రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ అవార్డు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: పెద్దపల్లిజిల్లా చిల్లపల్లి గ్రామానికి అరుదైన గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం అందించే జాతీయ పంచాయతీ అవార్డులు 2024లో మహిళా మిత్ర పంచాయతీ విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి చిల్లపల్లి గ్రామం ఎంపిక అయింది. ఈ అవార్డు కింద గ్రామానికి 70 లక్షల బహుమతిని 11న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందిస్తారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ 9 అంశాలను పరిగణలోకి తీసుకొని దేశవ్యాప్తంగా 27 గ్రామపంచాయతీలకు దీన్ దయాల్ ఉపాధ్యాయి పంచాయతీ వికాస్ పురస్కారాలు ప్రకటించింది. ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో మంథని మండలం చల్లపల్లి గ్రామపంచాయతీకి రెండో ర్యాంకు లభించింది. దీనితో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామం అవార్డును గెలుచుకోవడంలో గ్రామానికి చెందిన మహిళల శ్రమ ఎంతో ఉందని చెప్పవచ్చు. మహిళలు గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోవడానికి ఒకరికొకరు ప్రోత్సహించుకుంటూ అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసే సమావేశాలలో విధిగా అందరు పాల్గొంటూ.. వారి యొక్క సూచనలు సలహాలు తీసుకుంటూ.. సమిష్టి నిర్ణయాలు తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు. అధికారులు ప్రతి సమావేశంలో అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నారు. గ్రామంలో కొనుగోలు కేంద్రం కిరాణం కుట్టు మిషన్ సెంటర్ బ్యూటీ పార్లర్ మెడికల్ మొదలగు వ్యాపారాలలో మహిళలు రాణిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారు. ఈ గ్రామంలో 33 మహిళా సంఘాలు నిర్వహించబడుతున్నవి మహిళలు వీటిలో డబ్బును పొదుపు చేసుకుంటూ తమ అవసరాల నిమిత్తం లోన్లు తీసుకొని వ్యాపారాలు, వ్యవసాయం, డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసుకుంటూ వారి కాళ్ళపై నిలబడుతున్నారు.



# విజయవంతంగా ప్రజాపాలన

● ప్రజలతో కొన్ని విషయాలు పంచుకోవాలని అనుకుంటున్నా ● తెలంగాణ ప్రజలకోసం సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్..

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజాపాలన మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నా ప్రజలతో కొన్ని విషయాలు పెంచుకోవాలని అనుకుంటున్నానని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ మొదటి సంవత్సరంలో వ్యవసాయ రుణాల మాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో మీ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని సీఎం తెలిపారు. మన మహిళా సంక్షేమ పథకాలు, కుల గణన, పర్యావరణ, కేంద్రీకృత పట్టణాభివృద్ధి విధానాలు ఇతర ప్రభుత్వాల అనుకరణ కోసం చర్చిస్తున్నామన్నారు. మన ప్రభుత్వం సాధించిన కొన్ని కీలక విజయాలను క్లుప్తంగా జాబితా ఇస్తున్నానని సీఎం ట్వీట్ ద్వారా వివరించారు. 1. మహిళా సంక్షేమం: ఉచిత బస్సు, ఉచిత డొమెస్టిక్ పవర్ (200 యూనిట్ల వరకు), రూ. 500 వంట గ్యాస్ సిలిండర్. 2. రైతులు: ఇరవై ఐదు లక్షల (25,00,000) మంది రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ, రూ. 21,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం. కంటే ఎక్కువ ఉన్న సన్న బియ్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్. రైతులకు 24/7 ఉచిత విద్యుత్. 3. హౌసింగ్:నాలుగు లక్షల (400,000) ఇందిరా అమ్మ ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నాయి. 4. యువతకు ఉద్యోగాలు: ఒక్క ఏడాదిలో యువతకు 55,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలు.
ప్రైవేట్ రంగంలో లక్షల ఉద్యోగాలను సృష్టించి, 12 ఏళ్లలో అత్యల్ప నిరుద్యోగిత రికార్డు సృష్టించాము. 5. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశాము. 6. మాదక ద్రవ్యాలు మరియు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యుద్ధం. 7. స్కిల్స్ విశ్వవిద్యాలయం, స్పోర్ట్స్ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు.. 8. ఆర్థిక వృద్ధి / పట్టణాభివృద్ధి: గత తొమ్మిది నెలల్లో రెట్టింపు ఎఫ్‌డిఐలుబీ గత 11 నెలల్లో మొత్తం పెట్టుబడులు కూడా 200 శాతానికి పైగా పెరిగాయన్నారు. క్లైమేట్ క్రైసిస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు అర్బన్ రీఇమాజినేషన్ ప్రోగ్రామ్‌ను చేపట్టేందుకు భారతదేశంలో హైదరాబాద్‌ను మొదటి నగరంగా మార్చడం జరిగిందన్నారు.
భారీ వృద్ధి మరియు జీవన సౌలభ్యాన్ని నిర్ధారించడానికి ఫ్యూచర్ సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, రేడియల్ రోడ్లు, మెట్రో రైల్ యొక్క తదుపరి దశ మరియు భారతదేశపు మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీతో సహా అనేక ఇతర ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందని తెలిపారు. 9. కులాల సర్వే: భారతదేశపు మొట్టమొదటి సమగ్ర కులాల సర్వేలో ఒకటైన తెలంగాణ పౌరుల నుండి దాదాపు మొత్తం భాగస్వామ్యంతో చేపట్టిందని అన్నారు.
**10. ఇతరులు:** హైదరాబాద్ త్వరలో ట్రాన్స్‌జెండర్ మార్షల్స్ ద్వారా ట్రాఫిక్‌ను నిర్వహించే భారతదేశపు మొదటి నగరంగా అవతరించబోతోందని తెలిపారు. మేము ప్రజాస్వామ్యాన్ని మరియు ఉదారవాద విలువలను పునరుద్ధరించామన్నారు. డిసెంబర్ 9న సచివాలయంలో చతెలంగాణతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నా మన్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరి నమ్మకానికి నా కృతజ్ఞతలు అని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.

# ప్రజలు ఆమోదం తెలిపిన ప్రభుత్వం మాది

● బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను సాగనివ్వం ● బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి: మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నాయని మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క ఆదివారం పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడుతూ... తమ ప్రభుత్వానికి సంవత్సర కాలంలో ప్రజలు ఆమోదం తెలిపారన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో అర్బన్ నక్సలెట్స్ ఉన్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్న వాఖ్యలను ఖండిస్తున్నానని మంత్రి సీతక్క అన్నారు. తాను మాత్రమే నక్సల్స్ ఉద్యమంలో పాల్గొన్నానని.. వరంగల్‌లో లాయర్‌గా పనిచేశానని గుర్తుచేశారు. తాను మూడుసార్లు ప్రజా ప్రతినిదిగా పనిచేశానని అన్నారు. బీజేపీ పార్టీలో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్‌ది ఏ భావజాలమో బండి సంజయ్ తెలుసుకోవాలన్నారు. నేరుగా బండి సంజయ్ తనపై కామెంట్స్ చేయండి , కానీ క్యాబినెట్ అంతటిని అనడం సరికాదని అన్నారు. బీజేపీ మద్దతుతో టీడీపీ నుంచి గతంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని గుర్తుచేశారు. వరంగల్, కరీంనగర్ పోరాటాల గడ్డ అని.. ఈ విషయం బండి సంజయ్ తెలుసుకోవాలని మంత్రి సీతక్క చెప్పారు. బీజేపీ అగ్ర నాయకులు మోదీ, అమిత్ షాలు మావోయిస్టులను జన జీవన స్రవంతిలోకి రమ్మని అంటుంటే బండి సంజయ్ తమను అర్బన్ నక్సలెట్స్ అనడం శోచనీయమన్నారు. తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి తనను చాలా విధాలుగా సోషల్ మీడియాలో ట్రోల్ చేసి మనసును నొప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. బండి సంజయ్ తన వాఖ్యలను వెనుక్కు తీసుకోవాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్ లేని తెలంగాణ, శాంతి భద్రతల తెలంగాణనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు ఇళ్లు, భూములు పంపిణీ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మార్కెట్ పదవులు పొందగానే సరిపోదు అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో రైతులకు రుణాలు రీ షెడ్యూల్ చేయకపోవడంతో రుణమాఫీ అర్హతను కోల్పోయారని మంత్రి సీతక్క తెలిపారు.



# కేసీఆర్‌ది తుగ్లక్ పాలన

● రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన కేసీఆర్ ● పోలీసులను కార్యకర్తలుగా వాడిన గత ప్రభుత్వం ● ఫోన్ టాపింగ్ చేయించడం ● డబ్బుల మూటలు పట్టుకొచ్చిన వారికే పోస్టింగులు ● ధర్నా చౌక్ ఎత్తివేసి ప్రశ్నించే గొంతుకులను అణిచవేసిన ప్రభుత్వం ● రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ చార్జ్ షీట్, తుగ్లక్ పాలనపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోలీసులను పార్టీ కార్యకర్తలుగా వాడుకోవడం, ప్రతిపక్షాల ఫోన్లు టాప్ చేయించడం, డబ్బు మూటలు పట్టుకొచ్చిన వారిని తప్ప ఎవరినీ కలవకపోవడం ఇలాంటి ఘటనలతో అరాచక పాలన చేసిన ఘనత గత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుదని రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ చార్జ్ షీట్, తుగ్లక్ పాలనపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.. ప్రజలు నోరు తెరవకుండా ధర్నా చౌక్ లను ఎత్తేయడం, ఎమ్మెల్యేలను మంత్రులను కలవకపోవడం భారత రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన స్వేచ్ఛను హరించి వేశారు. ప్రశ్నించిన ప్రతివాడికి పార్టీనుంచి పోలీసులనుంచి బెదిరింపులు చేసినవారిది, తుగ్లక్ పాలననా ? సచివాలయం నుండి ప్రజాపాలన నిర్వహిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వానిది తుగ్లక్ పాలననా ? ఎర్రవెల్లిని రాజధానిగా చేసుకుని, ఫాంహౌస్ ను సెక్రటేరియట్ చేసుకుని ఎవరి మాటా వినకుండా ఒక రాష్ట్రాన్ని తన ఇష్టం వచ్చినట్లు పాలించిన వారిది తుగ్లక్ పాలనా కాదా? మోడ్రన్ తుగ్లక్ మాత్రం ప్రజాస్వామ్య భారతదేశంలో ఈ శతాబ్దానికి కేసిఆర్ ఒక్కడే. తుగ్లక్ అంటే ఎవరో మన తరాలకు తెలియదు. తుగ్లక్ అంటే ఇట్లా ఉంటాడని ఒక పెద్దాయన పదేళ్ళపాటు ప్రజలకు సినిమా వేసి మరీ చూపించారు. పదేండ్లు ప్రజల నెత్తిన టోపీ పెట్టిన అసలు సిసలు తుగ్లక్ మహారాజ్... కేసిఆర్... ఆ టైటిల్ కు ఇప్పుడే కాదు మరో 50 ఏండ్ల వరకు కూడా ఎవరూ పోటీకి రారు. ఈ ఏడాది కాలంలో రెవెన్యూ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పలు నిర్ణయాలు తీసుకొని రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాం. రెవెన్యూ విభాగంలో గణనీయమైన ప్రగతిని సాధించాం అని అన్నారు. ఒక వైపు ధరణి పోర్టల్ ప్రక్షాళనకు అవస రమైన చర్యలు చేపడుతూనే మరోవైపు ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నాం. ఇంకోవైపు కొత్త రెవెన్యూ చట్ట రూపకల్పనకు శ్రీకారం చుట్టి కొలిక్కి తీసుకువచ్చాం. వచ్చే శాసనసభ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం బిల్లును ప్రవేశపెట్టబోతున్నాం. అలాగే టెర్రా సిస్ అనే విదేశీ సంస్థ నుంచి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను తప్పించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన స్వదేశీ సంస్థ ఎన్ ఐ సి కి అప్పగిస్తూ కీలక నిర్ణ యం తీసుకున్నాం. ధరణి పోర్టల్ కారణంగా తెలంగాణ ప్రజలు ముఖ్యంగా వ్యవసాయదారులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. తరతరాలుగా తమ యజ మాన్యంలో ఉన్న భూములపై సర్వ హక్కులు కోల్పోయారు. భూముల వివ రాలను ధరణి పోర్టల్ లో నమోదు చేసే సమయంలో జరిగిన లోపాలు, అక్ర మాలు, అవకతవకల వల్ల లక్షలాది మంది రైతులు తీవ్ర మనోవేదనకు గుర య్యారు. రైతులు తమ భూములను అమ్ముకోవడానికి గాని, ఆ భూములపై బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికి గాని రైతుల పడ్డ కష్టాలు వర్ణనాతీతం. కాంగ్రెస్ ప్రజా పాలనలో ఈ పరిస్థితుల్లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్యులకు రెవెన్యూ సేవలు అందేలా పలు కీలక నిర్ణయాలు తీసు కున్నాం. ముఖ్యంగా ధరణి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి మార్గా లను చూపించేందుకు భూ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశాం అని స్పష్టం చేశారు.



# కేసీఆర్ వస్తే గౌరవం పెరుగుతుంది

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కల సాకరం చేసిన తల్లి సోనియా గాంధీ జన్మదినం నేడు.. డిసెంబర్ 9వ తేదీ అని.. ఈ నేపథ్యంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఏర్పాట్లను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ అంటే దొరలు, దొరసానులు కాదన్నారు. రజాకార్లపై తిరుగుబాటు చేసిన సాధారణ మహిళలని ఆయన తెలిపారు. వారి చరిత్ర తెలంగాణలో ఉందని ఆయన వివరించారు. ఆ క్రమంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సాధారణ మహిళ రూపంలో తయారు చేశామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. అయితే తెలంగాణ తల్లి ఆవిష్కరణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వస్తే.. ఆయన గౌరవం పెరుగుతోందని.. ఆయన ఈ కార్యక్రమానికి హాజరుకాకుంటే తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణతో సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీజేపీలో నాటి ఎమ్మెల్యే యండల లక్ష్మీనారాయణ తన పదవికీ రాజీనామా చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ కిషన్ రెడ్డి మాత్రం తన పదవికి రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు హాజరు కాని నేతలకు తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ రావాలని ఆహ్వానిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

**మాజీ సీఎం కేసీఆర్‌ను స్వయంగా ఆహ్వానించిన ప్రభుత్వం :** తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆహ్వానించింది. శనివారం అంటే.. డిసెంబర్ 7వ తేదీన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.

**అందుకే డిసెంబర్ 9వ తేదీ :** మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని గతంలో నాటి టీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తయారు చేయించారు. తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ సైతం తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో ఇరు విగ్రహాలు మధ్య రూపు రేఖల్లో తీవ్ర మార్పు ఉంది. దీంతో అటు ప్రతిపక్ష బీఆర్ఎస్, ఇటు అధికార కాంగ్రెస్ పార్టీల నేత మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇంకోవైపు 2014లో నాటి యూపీఏ అధ్యక్షురాలు సోనియాగాంధీ 23 జిల్లాలతో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో.. ఆ రాష్ట్ర వాసుల కల సాకారమైనట్లు అయింది. దీంతో సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9వ తేదీ. దాంతో ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు.

# మొబైల్‌లోనే మీసేవ సర్వీసులు

● మీ సేవలో మరో తొమ్మిది రకాల సర్వీసులను యాడ్ చేసిన ప్రభుత్వం ● మీ సేవ మొబైల్ యాప్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మీ సేవ మొబైల్ యాప్ ను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మొబైల్ లోనే మీ సేవ సర్వీసులు పొందేలా యాప్ రూపకల్పన చేశారు. మీ సేవలో మరో తొమ్మిది రకాల సర్వీసులను ప్రభుత్వం యాడ్ చేసినట్లు తెలిపారు. గ్యాప్ సర్టిఫికెట్.. సిటిజన్ నేమ్ చేంజ్ వంటి తొమ్మిది రకాల అంశాలను కొత్తగా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇన్ని రోజులు ఫిజికల్ గా వెళ్లి తీసుకునే అంశాలను ఇక నుంచి మీ సేవ నుంచే పొందే అవకాశం కల్పించామన్నారు. మీ సేవలో కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అన్ని విభాగాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధిని ముందుకు సాగించాలని పని చేస్తున్నామని తెలిపారు. జవాబు దారి తనంతో మేమేం చేశామో చెప్పామని మంత్రి తెలిపారు. ఏడాదిగా మేమేం చేశాం.. వచ్చే నాలుగేళ్ళు ఏం చేయబోతున్నామో విజయోత్సవాల ద్వారా చెప్తున్నామన్నారు. బ్యాంకు ద్వారా రైతు రుణాలను రెండు రోజుల్లోనే పొందేలా యాప్ తీసుకువచ్చామన్నారు. డ్రగ్స్ నియంత్రణకు విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా మిత్రా యాప్ రూపొందించామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మీ సేవల్లోకి కొత్త అంశాలను తీసుకొచ్చామని మంత్రి అన్నారు. ఆఫీస్ ల చుట్టూ తిరిగే అవకాశాలు లేకుండా కొత్తగా తొమ్మిది సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. టీ-ఫైబర్ కనెక్టివిటీ ప్రతి ఇంటికి అందుబాటులోకి వస్తుందన్నారు. ఒక కంప్యూటర్ కి సంబంధించిన అన్ని అంశాలను టీ-ఫైబర్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. టీ-ఫైబర్ కోసం కొన్ని ప్రాంతాల్లో అటవీ శాఖ అనుమతులు రావాల్సి ఉందని, క్లియర్ అయ్యేలా చేస్తామన్నారు మంత్రి. అభివృద్ధి కేవలం హైదరాబాద్ వరకు మాత్రమే పరిమితం కాదని ముఖ్యమంత్రి అన్నారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యాన్ని కూడా బయటకు తీసుకువచ్చేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఉపాధి పెంచే ప్రతి పరిశ్రమ మాకు ముఖ్యమని మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరగతి సంస్థలను ఎంకరేజ్ చేయాలని పదేళ్ల తరువాత కొత్త పాలసీ తీసుకువచ్చామన్నారు. చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు గత పదేళ్లుగా దాదాపుగా 4 వేల కోట్లు ఇన్సెంటివ్స్ ఇవ్వలేదని అన్నారు. దశల వారిగా ఇన్సెంటివ్స్ ఇస్తామని శుభవార్త చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రోగ్రెసివ్ ఐడియాస్ ను ప్రభుత్వంతో పంచుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో ప్రగతిని ఆపాలని విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ లో తెలంగాణ నంబర్ వన్ గా ఉందన్నారు. వచ్చే నాలుగేళ్లలో ఇండస్ట్రీస్ లోను నంబర్ వన్ గా నిలుస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## కాంగ్రెస్ ఏడాది పాలన విజయవంతంగా సాగింది

తెలంగాణ బ్యూరోప్రతినిధి: జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఏడాది పాలన విజయవంతంగా సాగిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. గతంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాచరిక వ్యవస్థకు అద్దం పట్టేలా రూపొందించారని, కాంగ్రెస్ మాత్రం సామాజిక తెలంగాణ దృక్పథంతో ముందుకు సాగుతుందన్నారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహం రైతు బిడ్డ రూపంలో ఉందని, తెలంగాణ తల్లి చేయి హస్తం గుర్తును చూపిస్తుందని బీఆర్ఎస్ వాళ్ళు చేస్తున్న ప్రచారం తప్పు అని ఆయన వ్యాఖ్యానించారు.

## ట్యాంక్‌బండ్‌పై ఎయిర్ షో..

● వీక్షించిన సీఎం, మంత్రులు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహిం చిన ఎయిర్ షో ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిగా హాజరై ఎయిర్ షోను ప్రారంభించారు. 15 సూర్య కిరణ్ విమానాలతో చేసిన విన్యాసాలు సందర్శకులను ఆకట్టుకు న్నాయి.
ఎయిర్ షోను తిలకించేందుకు నగరవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.
సీఎంతో పాటు శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఎయిర్ షోను వీక్షించారు.



# నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

● ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి ● "రేవంత్ సర్కార్ ఏడాది పాలన-గూస్ బంప్స్ తెప్పించే వీడియో సాంగ్ రిలీజ్!" ● సోనియా గాంధీ అనారోగ్యం కారణంగా రాకపై రాని క్లారిటీ ● ఢిల్లీ నుంచి పార్టీ అధిష్టాన పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం



హైదరాబాద్ : తెలంగాణ ఇచ్చిన పార్టీ అయినప్పటికీ.. పదేళ్ల విరామం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధి, ప్రియాంక గాంధీని ఆహ్వానించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు అదే అభిప్రాయంతో ఉన్నట్లు సమాచారం. గత సంవత్సరం డిసెంబర్ 7న ఎల్బీస్టేడియంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి సోనియా, రాహుల్, ప్రియాంక హాజరయ్యారు. ఇప్పుడు కూడా వారినే ఆహ్వానించాలని భావిస్తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహావిష్కరణను ఘనంగా నిర్వహించాలని సీఎం నిర్ణయించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోనియా గాంధీ చేతుల మీదుగా ఆవిష్కరించాలని భావిస్తున్నారు. ఆ తర్వాత సభ నిర్వహించే అవకాశం ఉంది. "రేవంత్ సర్కార్ ఏడాది పాలన-గూస్ బంప్స్ తెప్పించే వీడియో సాంగ్ రిలీజ్..!!" అలాగే ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో స్క్రీన్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. సోనియా గాంధీ అనారోగ్యం కారణంగా ఇక్కడి వస్తారో లేదో ఇంకా క్లారిటీ రాలేదు. ఇప్పటికే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను ఆహ్వానించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి వచ్చారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి సచివాలయం వద్ద జరుగుతున్న తెలంగాణ తల్లి పనులను పరిశీలించారు. కూలీలతో అప్యాయంగా మాట్లాడారు. పనులు జరుగుతున్న తీరు, ఇతర వివరాలు అడిగిన విషయం విదితమే. కాగా డిసెంబర్ 9కి ఒక ప్రత్యేకత ఉంది. ఆ రోజు తెలంగాణ ప్రకటిస్తూ 2009 డిసెంబర్ 9న యూపీఏ ప్రకటన చేసింది. అది కాకుండా ఆ రోజు సోనియా గాంధీ పుట్టిన రోజు కూడా. అందుకే డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే భారీగా ఏర్పాట్లు చేసింది. ట్యాంక్‌బండ్ ప్రాంతాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. విగ్రహావిష్కరణ తర్వాత జరిగే పబ్లిక్ మీటింగ్‌లో సీఎం ప్రసంగించనున్నారు. ఈ ప్రోగ్రామ్‌కు స్టేట్ వైడ్‌గా ఉన్న స్వయం సహాయక గ్రూపు సభ్యులు అటెండ్ కానున్నారు.

**ఢిల్లీ పెద్దల రాకపై డౌట్ :** ఈ నెల 9న నిర్వహించనున్న ప్రోగ్రామ్‌కు ఏఐసీసీ నుంచి ఏ లీడర్ వస్తారనే చర్చ పార్టీలో జరుగుతున్నది. ప్రస్తుత పరిస్థితుల్లో సోనియాగాంధీ వచ్చే చాన్స్ లేదని, రాహుల్ లేదా ప్రియాంకాగాంధీలో ఎవరో ఒకరు వస్తారని మొన్నటి వరకు అనుకున్నారు. కానీ ఇప్పటి వరకు వారి టూర్ షెడ్యూల్ ఫైనల్ కాలేదని తెలుస్తున్నది.

# ఏడాది పాలనపై హరీష్ రావు చార్జీషీట్

● పొన్నం ప్రభాకర్ కౌంటర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ ఏడాది పాలనపై మాజీ మంత్రి హరీష్ రావు ఇచ్చిన చార్జీషీట్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్షాలు ఇచ్చింది చార్జిషీట్ కాదు రిప్రజెంటేషన్ గా భావిస్తున్నామని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ వేరు కాదని తెలిపారు. వాళ్ళు ఇచ్చిన ప్రజెంటేషన్ చార్జిషీట్.. పార్టీలు మాకు ఇచ్చిన రిప్రజెంటేషన్ గా భావించి వాటిని కూడా పరిశీలిస్తామన్నారు. కానీ దురదృష్టకరం ఏమిటంటే సంవత్సర కాలం పరిపాలన తరువాత ఇవాళ మమ్మల్ని విమర్శించిన చార్జిషీట్ ఫైల్ చేసిన బాగుంటుండే అన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుండే ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మళ్ళీ సంవత్సరం కాగానే చార్జిషీట్ అని ఇస్తే ఇది భావ్యం కాదన్నారు.
ప్రభుత్వం ఏర్పడిన నెలకు ప్రభుత్వం ఎట్లా నడుస్తుంది అన్నారని తెలిపారు. పిల్లి శాపనార్థాలు పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని కూల గొడతామన్నారని మండిపడ్డారు. ఇద్దరు కలిసి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. తప్పకుండా వాళ్ళు ఇచ్చిన చార్జిషీట్ అంశాలు ప్రజా సంబంధించిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. అది చార్జిషీట్ కాదు రిప్రజంటేషన్.. ప్రతిపక్షాలు అంశాలను పరిశీలించి సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు.

# ధరణిపై దూకుడు పెంచిన ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ధరణిపై తెలంగాణ ప్రభుత్వం దూకుడు పెంచింది. ధరణి సమస్యలను శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టింది. ధరణిని ప్రక్షాళన చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ధరణిని ప్రక్షాళన చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గోస అనుభవించామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఎన్నో ఇబ్బందులు పెట్టిందని ధ్వజమెత్తారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచన స్వీకరిస్తామని తెలిపారు. తిరస్కరించిన ప్రతి ఫిర్యాదు ఎందుకు చేశారో కారణం ఉంటుందన్నారు. ధరణిలో కొన్ని మార్పులు చేశామని చెప్పారు. ధరణి నిర్వహణను విదేశీ సంస్థ నుంచి ఎన్ఐసీకి మార్చామని అన్నారు. లోపాలు సరిచేసి ఆర్‌వోఆర్ చట్టం 2024 తెస్తున్నామని చెప్పారు. కొత్త చట్టాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. పదేళ్లలో కేసీఆర్ కట్టిన ఇళ్లు గ్రామాల్లో కనపడటం లేదన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గనికి 3500 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో ఎక్కువ ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు.పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేయని పనులను ఒక సంవత్సరం కాలంలోనే రేవంత్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని అన్నారు. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి యూట్యూబ్ చానల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. ఇప్పటికీ కొన్ని అమలు చేశామని రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

## నెక్లస్ రోడ్‌లో ఫుడ్ స్టాళ్లను ప్రారంభించిన స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్



హైదరాబాద్, డిసెంబర్ 7 : ప్రజాపాలన - విజయోత్సవాలలో భాగంగా నెక్లెస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను రాష్ట్ర శాసన సభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, ఈ రోజు సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మున్సిపల్ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, జీఏడీ కార్యదర్శి రఘునందన్, జీఏడీ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు. పలు పసందైన వంటకాలతో ఫుడ్ స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం, పరిసర ప్రాంతాలు విద్యుత్ దీపాలంకరణతో మెరుస్తాన్నాయి. నగరంలో ప్రసిద్ధి చెందిన పలు బ్రాండెడ్ హోటల్స్ ఈ ఫుడ్ స్టాళ్ళ కౌంటర్స్ ఏర్పాటు చేశాయి. హైదరాబాదీ బిర్యాని, మొగులాయి వంటకాలు, చాట్, ఐస్ క్రీం, నార్తన్ తదితర వెరైటీ ఫుడ్ స్టాళ్ళ ఏర్పాటు. హైదరాబాద్, మొగులాయి, తెలంగాణ, ఆంధ్ర వంటకాలతో పాటు బేకరి ఐటమ్స్ ఐస్ క్రిమ్ పార్లర్లను విజయోత్సవాల్లో పాల్గొనే సందర్శకుల సౌకర్యార్థం వందకు పైగా ఫుడ్ స్టాళ్లను అందుబాటులోకి తెచ్చారు. అంతర్జాతీయంగా పేరొందిన హైద్రాబాదీ దమ్ బిర్యాని తోపాటు మొగలాయి, జఫ్రాని బిర్యాని పర్యాటకులకు అందించేందుకు ప్రముఖ హొటళ్ళయిన ప్యారెడైజ్, పిస్తా హౌజ్, షాదాబ్, బడేమియా కబాబ్ తదితర హొటళ్లు తమ బ్రాండ్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. వీటితోపాటు తెలంగాణ వంటకాలుగా పేరొందిన పాలమూరు గ్రీల్, తెలంగాణ విందు, అంకాపూర్ నాటు కోడి చికెను, ఫుడ్ జాయింట్స్ ను అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ కెఫ్, బ్రౌన్ బేర్ బేకరిలు ప్రాంకిల్ మ్యాగి హాట్నాట్ కాంటినెంటల్ కాఫీ, ఫ్రాంకి అండ్ రోల్స్, మొమోస్ అండ్ ఫ్రైస్ తో పాటు గోకుల్ చాట్ కూడ తమ సంస్థ ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేసారు. వీటి,తో పాటు ఆగ్రా చాట్ అండ్ స్వీట్స్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్లను కూడ ఏర్పాటు చేశారు.

# మహేష్..రాజమౌళి టార్గెట్ ఫిక్స్



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబోలో ప్రేక్షకుల ముందుకు రానున్న పాన్ ఇండియా మూవీ ఎస్.ఎస్. ఎమ్.బి29పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా.. అవి చివరి దశలో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి తర్వాత రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేయనున్నారని సమాచారం. ప్రస్తుతం మహేష్ బాబు తనను తాను మేకోవర్ చేసుకుంటున్నారు. ప్రాజెక్ట్ చర్చల్లో బిజీగా ఉన్నారు. అదే సమయంలో రాజమౌళి.. వర్క్ షాపులు నిర్వహిస్తున్నారు. మెయిన్ క్యాస్టింగ్ సెలక్షన్ కోసం చర్చలు జరుపుతున్నారు. రీసెంట్ గా షూటింగ్ లొకేషన్స్ ను పరిశీలించి ఫిక్స్ చేసిన వచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే అన్ని విషయాలు ప్రకటించనున్నారని ప్రచారం సాగుతోంది. మూవీ రూపొందుతున్నట్లు ప్రచారం జరుగుతుండగా.. మహేష్ ను నెవ్వర్ బిఫోర్ అనేలా చూపించనున్నారని ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. 2027లో మూవీ వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ మోస్ట్ అవైటెడ్ మూవీ ఎప్పుడూ హాట్ టాపిక్‌గా ఉండగా.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ కొత్త చర్చ మొదలైంది. ఎస్.ఎస్.ఎమ్.బి 29 ప్రాజెక్ట్ కు బాక్సాఫీస్ టార్గెట్ ను ఎవరు సెట్ చేస్తారోనని ఇప్పుడు నెటిజన్లు డిస్కస్ చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు బాక్సాఫీస్ వద్ద రూ.1000 కోట్ల క్లబ్ లోకి అడుగుపెట్టిన ఫస్ట్ తెలుగు డైరెక్టర్ గా రాజమౌళి అన్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన బాహుబలి-2 రూ.1700 కోట్లకు పైగా రాబట్టగా.. ఆర్ఆర్ఆర్ రూ.1250 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించింది. రాజమౌళి తర్వాత రూ.1000 కోట్ల క్లబ్ లోకి వెళ్లాలని అంతా ట్రై చేస్తుండగా.. రీసెంట్ గా కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ అడుగుపెట్టారు. ఇప్పుడు అల్లు అర్జున్ పుష్ప-2 వెయ్యి కోట్ల మార్క్ టచ్ చేస్తుందని అంతా అంచనా వేస్తున్నారు. అయితే ఎస్.ఎస్.ఎమ్.బి 29 సినిమాకు రాజమౌళి రూ.1000 కోట్లనే టార్గెట్ గా పెట్టుకుని ఉంటారని చెబుతున్నారు నెటిజన్లు. కానీ ఆ సినిమాకు ముందు పలు భారీ చిత్రాలు రిలీజ్ కానున్నాయి. టాలీవుడ్ కు చెందిన అనేక మంది హీరోలు మ్యాసివ్ చిత్రాలతో సందడి చేయనున్నారు. అందుకే ఎస్.ఎస్.ఎమ్.బి 29 కన్నా ముందు వచ్చిన సినిమాలు రూ.1000 కోట్లకు పైగా సాధిస్తే.. అదే రాజమౌళి టార్గెట్ అవుతుందని, దానిని బ్రేక్ చేయాలని అనుకుంటారని అభిప్రాయపడుతున్నారు. మరి చూడాలి ఏం జరుగుతుందో.

## అనుష్క బ్లడ్ స్టోరీకి గుమ్మడి కాయ..!



స్టార్ హీరోయిన్ అనుష్క సుదీర్ఘ విరామం తర్వాత క్రిష్ దర్శకత్వంలో 'ఘాటీ' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఇటీవల వచ్చిన టీజర్‌లో అనుష్కను మరీ వైల్డ్‌గా చూపించడంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు ప్రతి ఒక్కరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఘాటీ గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. చాలా మంది లేడీ యానిమల్ మాదిరిగా అనుష్క ఉందని కామెంట్స్ చేస్తే బాబోయ్ మరీ ఇంత బ్లడ్ స్టోరీ ఏంట్రా బాబు అంటూ కొందరు అవాక్కయ్యారు. మొత్తానికి అనుష్క ఘాటీ సినిమా గత కొన్ని రోజులుగా వార్తల్లో కొనసాగుతూనే ఉంది. ఈ సినిమా గురించి కొత్త వార్త ఒకటి మీడియా వర్గాల ద్వారా వచ్చింది. టెర్రస్ పై అదే మాట్లాడాం: బన్నీ దర్శకుడు క్రిష్ 'ఘాటీ' సినిమాను 2025 సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని నిర్ణయించుకున్నారు. అందుకు గాను సినిమా షూటింగ్‌ను డిసెంబర్‌లో పూర్తి చేయాలని భావించారు. కానీ ఇప్పటికే షూటింగ్ పూర్తి అయిందని తెలుస్తోంది. అనుకున్న దాని కంటే వారం రోజుల ముందుగానే ఘాటీ సినిమాకు గుమ్మడి కాయ కొట్టేశారట. తాజాగా సినిమా షూటింగ్ పూర్తి కావడంతో గుమ్మడి కాయ కొట్టినట్లుగా యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. షూటింగ్ ముగించిన దర్శకుడు క్రిష్ రాబోయే రెండు మూడు నెలలు పూర్తిగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పై దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కోసం శ్రీవిష్ణు హీరోయిన్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాను వదిలేసి మరీ క్రిష్ ఈ సినిమాను చేశాడు అంటే ఆయనకు ఈ సినిమాపై ఎంత నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో అనుష్కతో ఆయన చేసిన వేదం సినిమాకు ఏ స్థాయి ప్రశంసలు దక్కాయి అనేది తెల్సిందే. ఇప్పుడు ఘాటీ సినిమాకు సైతం అదే స్థాయిలో మంచి స్పందన వస్తుంది అనే నమ్మకంను ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తున్నారు. ఘాటీ సినిమాలో అనుష్క మాస్ లుక్, వైల్డ్ యాక్టింగ్కి ఆమె ఫ్యాన్స్‌తో పాటు అందరు హీరోల ఫ్యాన్స్ ఫిదా కావడం ఖాయం అని, ఘాటీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అంటూ నెటిజన్లు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో మాత్రమే కాకుండా కన్నడం, మలయాళం, తమిళ్, హిందీలోనూ ఈ సినిమాను డబ్ చేసి విడుదల చేయబోతున్నారు. బాహుబలి స్టార్ కావడంతో అనుష్క సినిమా అనగానే అన్ని భాషల్లోనూ అంచనాలు ఉన్నాయి. పైగా అనుష్క గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచినా అన్ని భాషల్లోనూ విడుదల కాబడ్డాయి. కనుక ఈ సినిమా సైతం అన్ని భాషల్లో విడుదల కావడం ఖాయం. అన్ని భాషల ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా ఈ సినిమా ఉంటుంది అనే విశ్వాసంను యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా నుంచి స్పెషల్ గ్లిమ్స్‌ను త్వరలో విడుదల చేస్తారేమో చూడాలి.

## బరిలోకి పూజా

పూజాహెగ్డే నటించిన సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చి ఏడాదిన్నర దాటింది. అమ్మడు చివరిగా బాలీవుడ్ లో నటించిన కిసీకా భాయ్ కిసీకా జాన్ సిని మాతో థియేటర్లోకి వచ్చింది. అటుపై ఒక్కసారిగా సైలెంట్ అయిపో యింది. 2023 ఏప్రిల్ నుంచి ఇంతవరకూ ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేదు. అవకాశాలు లేకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. దీంతో ఎక్కడ నుంచి వెళ్లిందో మళ్లీ అక్కడికే తిరిగొచ్చింది. ఇప్పటికే తెలుగు, తమిళ్ మూడు సిని మాలు కమిట్ అయిన సంగతి తెలిసిందే. బన్నీ అయితే హిందీలో దేవా అనే సినిమా ఒకటి చేసింది. ఆ సినిమా ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఈ చిత్రానికి సంబంధించి మిగతా పనులు కూడా పూర్తి చేసి ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న రిలీజ్ చేయాలను కున్నారు. అధికారికంగా రిలీజ్ తేదీ కూడా ఇచ్చారు. అయితే ఇప్పుడీ చిత్రాన్ని అంతకంటే ముందే రిలీజ్ చేస్తున్నారు. జనవరి 31న చిత్రాన్ని రిలీజ్ చేస్తు న్నట్లు అధికారికంగా ప్రకటించారు. దేవా మీరు అనుకున్న తేదీ కంటే ముందే వస్తుంది. హృదయాల్ని కదిలించే మర్చిపోలేని అనుభవం కోసం సిద్దంగా ఉండండి అని తెలిపారు. ఆ రకంగా పూజాహెగ్డే ముందుగానే ప్రేక్షకుల్ని మెప్పించడానికి రెడీ అవుతుంది. ఇందులో షాహిద్ కపూర్ హీరోగా నటిస్తు న్నాడు. ఈ యాక్షన్ థ్రిల్లర్ ని రోషన్ ఆండ్రూస్ తెరకెక్కిస్తున్నాడు. ఇక ఈ అమ్మడు తెలుగులో చివరిగా ఆచార్య చిత్రంలో నటించింది. అటుపై ఎఫ్-3లో ఐటం పాటలో నటించింది. అప్పటి నుంచి టాలీవుడ్ కి దూరంగా ఉంది. ప్రస్తుతం సూర్య హీరోగా నటిస్తోన్న 44వ చిత్రంలో నటిస్తోంది. అలాగే దలపతి విజయ్ నటిస్తోన్న 69వ చిత్రంలోనూ హీరోయిన్ గా ఎంపికైంది.






## పాన్ ఇండియా సినిమా తీయకముందే పాన్ ఇండియా స్టార్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రీజనల్ గా అతడి స్టార్ డమ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఓపెనింగ్ రూపంలో భారీ వసూళ్లు సాధించగల స్టామినా ఉన్న నటుడు. ఈ విషయంలో పీకేని కొట్టే మరో హీరో లేడు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రీమియర్ షోలు వేసి సినిమా పోయింది అనే టాక్ వచ్చినా పవన్ కళ్యాణ్ కోసం ఓపెనింగ్ రోజున థియేటర్ కి వెళ్లి చూసే డై హార్డ్ అభిమానులు తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది మంది ఉన్నారు. టెర్రస్‌పై అదే మాట్లాడాం: బన్నీ అం దుకే అతడి సినిమాలు భారీ ఎత్తున ఓపెనింగ్స్ సాధి స్తుంటాయి. మరి పాన్ ఇండి యాలో అంతటి క్రేజ్ పీకే కి సొంతమా? అంటే! ఆ లెక్క హరి హర వీరమల్లు తెలుస్తుంది. మార్చి 28న వీరమల్లు రిలీజ్ అవుతుంది కాబట్టి అప్పుడు తేలుద్ది. ఇదే అతడి తొలి పాన్ ఇం డియా సినిమా. దీని తర్వాత రిలీజ్ అవుతుంది. అది రెండవ పాన్ ఇండియా సినిమా అవుతుంది. అయితే పవన్ ఇంతవరకూ పాన్ ఇండియా సినిమా తీయకపోయినా? అతడి క్రేజ్ మాత్రం పాన్ ఇండియాకి ఎప్పుడో తాకేసింది. రాజకీయాల ద్వారా....ప్రధాని మోదీ, అమిత్ షా లాంటి ఉద్దండులు ఇచ్చిన ప్రచారం ద్వారా. ప్రస్తుతం పవన్ పార్టీ జనసేన బీజేపీ తో పొత్తతో ముందుకెళ్తున్న సంగతి తెలిసిందే. 2024 ఎన్నికల్లో పొత్తుతోనే పవన్ గెలిచాడు. ఆ గెలుపు అనం తనం ప్రధాని మోదీ సహా పార్టీ పెద్దలంతా అమరావ తికి విచ్చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అన్నద మ్ములిద్దరి చేతులు పట్టుకుని మోదీకి ఒక్కసారి అలా పైకి లేపేసరికి దేశమంతా చిరు-పవన్ లవైపు చూసింది. ఆ సన్నివేశం చూసి చిరంజీవి ఎంతో ముచ్చ టపడ్డారు. తాను సాధించలేకపోయింది రాజకీయాల్లో తమ్ముడు సాధించాడని ఎంతో సంతోషం పడ్డారు. పవన్ గురించి జాతీయ మీడియా ఛానెల్స్ ప్రత్యేక కథనాలతో ఇండియాలో మరింత ఫేమస్ చేసాయి. రాజకీయంగా అతడు ఫేమస్ అయినా? అంతకు ముందు నటుడు. ఇప్పుడా పొలిటికల్ పాన్ ఇండియా క్రేజ్ సినిమా పరంగానూ కొంత కలిసొచ్చే అంశమే.

## చుట్టమల్లే వర్సెస్ నానాహైరానా

రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా "గేమ్ ఛేంజర్". 2025 సంక్రాంతి సందర్భంగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్ లో భాగంగా గురువారం సినిమాలోని 'నానా హైరానా' అనే మూడో పాటని విడుదల చేశారు. "ప్రియమైన హైరానా.. మొదలాయే నాలోనా లలనా నీ వలనా" అంటూ సాగిన ఈ మెలోడీ గీతానికి ఎస్. థమన్ స్వరాలు సమకూర్చారు. సింగర్స్ శ్రేయా ఘోషల్, కార్తీక్ కలిసి ఆలపించారు. ఈ పాటకి సంగీత ప్రియుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. అయితే ఈ పాట విడుదలైనప్పటి నుండి 'చుట్టమల్లే' తో కంపేరిజన్స్ మొదలయ్యాయి. సుక్కూ వల్ల స్టార్ అయ్యా.. టెర్రస్ పై అదే మాట్లాడాం: బన్నీ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వం వహించిన సినిమా "దేవర 1". ఇందులో అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన 'చుట్టమల్లే' పాట ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మూడు నెలల క్రితం వచ్చిన ఈ సాంగ్ తెలుగు వెర్షన్ లిరికల్ వీడియో యూట్యూబ్ లో 25 కోట్లకు పైగా వ్యూస్ రాబడితే, వీడియో సాంగ్ ఇప్పటికే 3 కోట్లకి పైగా వ్యూస్ సాధించింది. మ్యూజిక్ లవర్స్ ను అంతగా ఆకట్టుకున్న ఈ పాటకు, ఇప్పుడు 'గేమ్ ఛేంజర్' సినిమాలోని 'నానా హైరానా' సాంగ్ మధ్య పోలికలు పెడుతున్నారు. రెండు మెలోడీ సాంగ్స్ లో ఏది బాగుందంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. స్పెషల్ సాంగ్ కోసం శ్రీవిష్ణు హీరోయిన్ 'నానా



హైరానా' 'చుట్టమల్లే' సాంగ్స్ మధ్య కొన్ని సిమిలారిటీస్ ఉన్నాయి. రెండు రొమాంటిక్ మెలోడీ గీతాలకు రామజోగయ్య శాస్త్రి అద్భుతమైన సాహిత్యం అందించారు. రెండు పాటలకు డ్యాన్స్ మాస్టర్ బాస్కో మార్టిస్ నే కొరియోగ్రఫీ చేసారు. 'గేమ్ ఛేంజర్' పాటను న్యూజిలాండ్ లో షూట్ చేస్తే, 'దేవర' సాంగ్ ను థాయిలాండ్ లోని కోహ్ హాంగ్ ఐలాండ్ లో చిత్రీకరించారు. అయితే 'నానా హైరానా' మెలోడీ ఆఫ్ ది ఇయర్ అని రామ్ చరణ్ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తుంటే.. 'చుట్టమల్లే'ని కొట్టే మెలోడీ రాదని ఎన్టీఆర్ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. నిజానికి మెలోడీ విషయంలో థమన్ ఎప్పుడూ ఫెయిల్ అవ్వలేదు. హీరో ఎవరైనా, సినిమా ఏదైనా తన మార్క్ చూపిస్తూ వస్తున్నారు. ఇప్పుడు 'నానా హైరానా' సాంగ్ తోనూ తన మ్యాజిక్ రిపీట్ చేసారు. అదే సమయంలో అనిరుధ్ కూడా మెలోడీ ట్యూన్స్ లో తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. సినిమాలో సందర్భాన్ని బట్టి బ్యూటిఫుల్ మెలోడీలను కంపోజ్ చేస్తూ ప్రశంసలు అందుకుంటూ వస్తున్నారు. ఆ విధంగానే 'చుట్టమల్లే' పాటతో అందరినీ ఆకట్టుకున్నారు. థియేటర్లలో ప్రేక్షకులు 'ఆహ్' సౌండ్ తో రచ్చ చేశారంటేనే ఈ పాట ఎంతగా రీచ్ అయిందో అర్థం చేసుకోవచ్చు. 'చుట్టమల్లే' పాటలో ఎన్టీఆర్, జాన్వీ కపూర్ ల మధ్య కెమిస్ట్రీ ఎంత బాగుందో.. 'నానా హైరానా' సాంగ్ లో రామ్ చరణ్, కియారా అద్వానీల కెమిస్ట్రీ కూడా అంతే బాగుంది. రెండు పాటల్లోనూ సింపుల్ స్టెప్పులు ఆకట్టుకున్నాయి. సింగర్ వాయిసెస్ కూడా ఈ పాటలకు స్పెషల్ అట్రాక్షన్ తీసుకొ చ్చాయి. కాకపోతే 'నానా హైరానా' పాట శంకర్ మార్క్ విజువల్స్ తో కాస్త గ్రాండియర్ గా ఉంది. ఈ పాటను ఇండియాలోనే ఇప్పటి వరకు ఎవరూ చిత్రీకరించని విధంగా రెడ్ ఇన్‌ఫ్రా కెమెరాతో చిత్రీకరించారు. ఖర్చు కూడా భారీగానే పెట్టారని తెలుస్తోంది. కానీ అంత ఎక్కువ ఖర్చు చేయకుండానే 'చుట్టమల్లే' పాటలో మంచి విజువల్స్ అందించారు. ఇక సినిమాలో తన పాత్రకు తగ్గట్టుగా ఎన్టీఆర్ 'చుట్టమల్లే'లో రగ్గడ్ అవతార్‌లో కనిపిస్తే.. 'నానా హైరానా' పాటలో రామ్ చరణ్ హ్యాండ్సమ్ లుక్ లో కనిపించారు. ఇద్దరూ తమ స్క్రీన్ ప్రెజెన్స్ తో, స్టెప్పులతో ఆకట్టుకున్నారు. అక్కడ జాన్వీ కపూర్ గ్లామర్ ట్రీట్ నెక్స్ట్ లెవల్ లో ఉంది. ఇక్కడ కియారా అద్వానీ అందంగా కనిపించింది కానీ, జాన్వీ మాదిరిగా ఎక్స్‌పోజింగ్ చేయలేదు.. రొమాంటిక్ ఎక్స్ ప్రెషన్స్ ఇవ్వలేదు. ఇప్పటికైతే 'నానా హైరానా' లిరికల్ వీడియో మాత్రమే వచ్చింది కాబట్టి, విజువల్ గా 'చుట్టమల్లే' పాటతో కంపేర్ చేయడం సరికాదు. మెలోడీ ట్యూన్స్ పరంగా అయితే థమన్, అనిరుధ్ ఇద్దరూ తమ బెస్ట్ ఇచ్చారనే చెప్పాలి. సో రెండు పాటల మధ్య పోలికలు పెట్టకుండా, మ్యూజిక్ లవర్స్ రెండిటినీ ఎంజాయ్ చేస్తారని భావించవచ్చు.



## సమంతను వెనక్కునెట్టిన శోభిత

**మోస్ట్ పాపులర్ నటీమణుల జాబితాలో శోభిత ధూళిపాళ ప్రముఖ నటిగా నిలిచారు. గతంలో సమంతనే ముందు ఉండేది అలాంటిది సమంతను వెనక్కి నెట్టారు. ప్రముఖ ఎంటర్ టైన్ మెంట్ పోర్టల్ ఐఎండీబీ విడుదల చేసిన జాబితాలో శోభిత ఐదో స్థానంలో ఉండగా సమంత ఎనిమిదో స్థానంలో నిలిచారు. ఈ ఏడాది 'బ్యాడ్ న్యూజ్', 'లైలా మజ్ను' రీరిలీజ్ 'భూల్ భులయ్యా 3' సినిమాలు విడుదలైన నేపథ్యంలో త్రిప్తి డిమ్రీ ఈ జాబితాలో టాపర్ గా ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 250 మిలియన్ సందర్శకుల వాస్తవ వీక్షణల ఆధారంగా ఈ ర్యాంకింగ్స్ ఇచ్చినట్లు ఐఎండీబీ వెల్లడించింది.**

ఈ జాబితాలో రెండో స్థానంలో దీపికా పదుకొణే, మూడో స్థానంలో ఇషాన్ ఖత్తర్, నాలుగో స్థానంలో షారుక్ ఖాన్ నిలిచారు. ఐదో స్థానంలో శోభిత ధూళిపాళ ఉన్నారు. చైతూతో పెళ్లితో పాటు ఆమె నటించిన మంకీ మ్యాన్ విడుదల సందర్భంగా నెటిజన్లు ఆమె కోసం ఎక్కువగా సెర్చ్ చేశారని ఐఎండీబీ వెల్లడించింది. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా శార్వరీ, ఐశ్వర్య రాయ్ ఉండగా ఎనిమిదో ర్యాంక్ ను సమంత దక్కించుకున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044